www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

ఆదివారం, 26.05.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 225

## జూన్ 12 నుంచి స్కూల్స్ రీ-ఓపెన్

- వచ్చే ఏడాది మార్చి 23 వరకు వర్కింగ్ డేస్
- 2024-25 విద్యాశాఖ అకడమిక్ ఇయర్ క్యాలెండర్
- స్కూళ్లకు 229 పని దినాలు
- అక్టోబర్ 2 నుంచి 14 వరకు దసరా హాలిడేస్
- వచ్చే ఏడాది జనవరి 13 నుంచి 17 వరకు సంక్రాంతి సెలవులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరం జూన్ 12వ తేదీ నుంచి ప్రారంభంకానుంది. ఈమేరకు 202425 అకడమిక్ క్యాలెండర్ ను విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం శనివారం ప్రకటించారు. ఈ విద్యాసంవత్సరంలో మొత్తం పాఠశాలలకు మిగతా 2లో



# ప్రశాంతంగా ఆరో విడత పోలింగ్

- 6 రాష్ట్రాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో పోలింగ్
- బెంగాల్‌లో అధికంగా 77.99 శాతం
- జమ్మూకశ్మీర్ 51.35 శాతం
- 889 మంది అభ్యర్థులు బరిలో
- ఓటేసిన ప్రముఖులు





**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

దేశంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆరో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 6 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లో 889 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సాయంత్రం 5 గంటల వరకు 57.70 శాతం పోలింగ్ నమోదైంది. బంగాల్‌లో అధికంగా 77.99 శాతం ఓటింగ్ నమోదు కాగా, జమ్ముకశ్మీర్ 51.35 శాతం పోలింగ్ నమోదైంది. మరోవైపు, ఆరో విడతలో భాగంగా దేశ రాజధాని దిల్లీలో పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కేంద్రీయ విద్యాలయలోని పోలింగ్ కేంద్రంలో ఉదయం 9 గంటల ప్రాంతంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఓటు వేశారు. ప్రతీ ఓటరూ తమ బాధ్యతను నెరవేర్చాలని ఆమె పిలుపునిచ్చారు. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఆయన సతీమణి సుదేశ్ నార్త్ ఎవెన్యూ ప్రాంతంలోని CPWD సర్వీసు పోలింగ్ కేంద్రంలో క్యూలో నిలబడి ఓటు వేశారు.

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కు వినియోగించుకున్నారు. APJ అబ్దుల్ కాలం లేన్‌లోని అటల్ ఆదర్శ విద్యాలయంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన తొలిపురుషుడు ఆయనే కావడంతో అధికారులు జైశంకర్‌కు ధ్రువపత్రం ఇచ్చారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ హస్తినలోని ఒక పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ దిల్లీలోని నిర్మన్ భవన్ పోలింగ్ కేంద్రంలో ఉదయం తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో ఓటు వేశారు. దిల్లీలోని లోధి రోడ్‌లోని పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ, ఆమె భర్త రాబర్ట్ వాద్రా, కుమార్తె మిరయా, కుమారుడు రేహాన్ వాద్రా లైన్‌లో నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. మిగతా 2లో

## డ్రగ్స్ అంటేనే భయపడాలి

- గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం
- అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలి
- డ్రగ్స్ నిర్మూలన అంశాలపై సీఎం రేవంత్ సమీక్ష

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



డ్రగ్స్ పదం వింటేనే భయపడేలా పోలీసుల చర్యలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి బంజారాహిల్స్లోని కమాండ్ కంట్రోల్కు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. అక్కడకు చేరుకున్న సీఎంకు సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం సైబర్ సెక్యూరిటీ వింగ్, డ్రగ్స్ కంట్రోల్ వింగ్ సెంటర్లను సీఎం పరిశీలించారు. ఆ తర్వాత డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య హాజరయ్యారు. అలాగే జీహెచ్ఎంసీ కమిషనర్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సమీక్షకు హాజరు అయ్యారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్పై ఉక్కుపాదం మోపాలని, ఈ విషయంలో మరింత యాక్టివ్గా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరా చైన్ను బ్రేక్ చేయాలని ఆదేశించారు. సరఫరా చేయాలంటేనే భయపడేలా చర్యలు ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ కేసుల్లో సెలబ్రిటీలు ఉన్నా ఎంత పెద్ద వారున్నా ఉపేక్షించొద్దని స్పష్టం చేశారు. అవసరమైతే యాంటీ డ్రగ్స్ టీమ్స్ను ఏర్పాటు చేయండని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఎఫెక్టివ్గా పని చేసేవారిని ప్రోత్సహించండని చెప్పారు. డ్రగ్స్పై ఉక్కుపాదం మోపేందుకు ఏం కావాలన్నా ప్రభుత్వం మిగతా 2లో

**తీన్మార్ మల్లన్నను గెలిపించండి** | ఎమ్మెల్యే కడియం శ్రీహరి వివరాలు 2లో

# యుద్ధ ప్రాతిదికన మేడిగడ్డ మరమ్మతులు

- పునరుద్ధరణ చర్యల్లో రోజుకో సమస్య
- 16వ గేటు ఎత్తే క్రమంలో ఇబ్బందికర పరిస్థితి
- వచ్చే వారం బ్యారేజి పరిశీలనకు రేవంత్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మేడిగడ్డ బ్యారేజీ తాత్కాలిక పునరుద్ధరణ చర్యల్లో భాగంగా రోజుకో సమస్య ఎదురువుతోంది. ఒక సమస్యను పరిశీలించి, ముందడుగు వేసేక్రమంలో మరో సమస్య తలెత్తుతుంది. బ్యారేజీలో దెబ్బతిన్న, కుంగిన ఏడో బ్లాక్ ప్రాంతంలో విభిన్న సవాళ్లు ఎదురవుతుండగా ఇంజినీరింగ్ అధికారుల పనితనంతో ముందుకు సాగాల్సిన పరిస్థితి వస్తోంది. మూసిఉన్న గేట్లను ఎత్తే ప్రక్రియలో 15వ గేటును ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఎత్తారు. 16వ గేటు ఎత్తే క్రమంలో ఇబ్బందికర పరిస్థితి ఎదురైంది. మిగతా గేట్లను ఎత్తడానికి సమాయాత్తం అవుతూ, ఏడో బ్లాక్ ప్రదేశంలో పునరుద్ధరణ చర్యలను సాగిస్తున్నారు. ఇందులో పలు పనులు సాగుతుండగా సమస్యలు ఎదురువుతున్నాయి., శుక్రవారం పనులు చేస్తుండగా 20వ పియర్ వద్ద భారీ బుంగను ఇంజినీరింగ్ అధికారులు గుర్తించారు. ఇందులో మిగతా 2లో



హామీలన్నీ అమలు చేస్తే

**రాజకీయ సన్యాసం తీసుకుంటా**

ఈటల రాజేందర్

వివరాలు 2లో

బిడ్డర్లు, రైస్ మిల్లర్లకు మధ్య

**బాండ్ పేపర్‌తో ఒప్పందం**

బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

వివరాలు 2లో



# గేమ్ జోన్‌లో ఘోర అగ్నిప్రమాదం

- 22 మంది మృతి లోపల అనేక మంది పిల్లలు
- సహాయక చర్యల్లో పోలీసులు నిమగ్నం
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలి : గుజరాత్ సీఎం
- మరణించిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్ గ్రేషియా



**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

గుజరాత్‌లోని రాజ్‌కోట్లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో చిన్నారులు సహా 22 మంది చనిపోయారు. మరికొందరు గాయపడ్డారు. ఇంకా పలువురు మంటల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. నగరంలోని టీఆర్‌పీ గేమ్ జోన్‌లో శనివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటల్లో చిక్కుకున్న కొందరిని కాపాడారు పోలీసులు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. చెలరేగుతున్న మంటలను అగ్నిమాపక సిబ్బంది అదుపు చేశారు. వేసవి సెలవుల కారణంగా గేమ్జోన్లో ఘటనా సమయంలో చాలా మంది పిల్లలు ఉన్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని రాజ్‌కోట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ధవల్ హరిపరా తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని చెప్పారు.

### మోదీ సంతాపం

మరోవైపు, అగ్నిప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోయినందుకు ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని విధాలుగా సహాయం అందించేందుకు స్థానిక యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. "రాజ్‌కోట్‌లో అగ్నిప్రమాదం జరగడం చాలా బాధాకరం. నా ఆలోచనలు తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారందరితో ఉన్నాయి. క్షతగాత్రుల కోసం ప్రార్థిస్తున్నా. స్థానిక యంత్రాంగం బాధితులకు అన్ని విధాలా సహాయాన్ని అందించడానికి కృషి చేస్తోంది" అని ఎక్స్ మోదీ ట్వీట్ చేశారు. భూపేంద్ర పటేల్తో ఫోన్లో మాట్లాడినట్లు తెలిపారు.

### సిటీలో మిగతా గేమ్ జోన్లు బంద్!

పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపిన మిగతా 2లో

**జూన్ 1 నుంచి ఇంటర్ సప్లిమెంటర్ వాల్యుయేషన్**

మూడు విడుతల్లో ప్రక్రియ • ఇంటర్ బోర్డు వెల్లడి వివరాలు 2లో

**ప్రశ్నించే గొంతుకనవుతా**

ఏనుగుల రాకేశ్ రెడ్డి వివరాలు 2లో

# కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేసింది

- జాబ్ క్యాలెండర్ పెద్ద మోసం
- 2 లక్షల ఉద్యోగాల ఊసే లేదు
- జాబ్ క్యాలెండర్ అతిగతి లేదు
- మాజీ మంత్రి కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

జాబ్ క్యాలెండర్ పేరిట కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు అని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక మోసాలు జరుగుతున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏడాదిలో ఇస్తామన్నారు. ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్1 కింద 503 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే.. దాన్ని రద్దు చేసి కొత్తగా 60 పోస్టులు కలిపి మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చారు. దాన్ని కొత్త నోటిఫికేషన్ అంటున్నారు. 50 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తమన్నాడు. తాము 5,089 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే దాన్ని కూడా రద్దు చేశారు. అయితే 50 వేల ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ వస్తదని అనుకుంటే.. 5,089 పోస్టులకు అదనంగా మరో 5913 కలిపి 11 వేల ఉద్యోగాలతో కొత్త మిగతా 2లో



# అణుబాంబులకు అస్సలు భయపడం

- పీఓకే స్వాదీనం చేసుకుంటాం
- మోదీ 310 సీట్లు గెలుచుకున్నారు
- కాంగ్రెస్ 40 సీట్లకే పరిమితమవుతుంది
- అభివృద్ధి అనేది బీజేపీకి అలవాటే
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) భారత్ లో అంతర్భాగమని, దాన్ని స్వాధీనం చేసుకుంటామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మరోసారి స్పష్టం చేశారు. తమను భయపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ పొరుగు దేశం(పాకిస్థాన్) వద్ద అణు బాంబులు ఉన్నాయని వ్యాఖ్యానిస్తోందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తొలి ఐదు విడతల్లో ప్రధాని నరేంద్ర మోదీ 310 సీట్లు గెలుచుకున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. చివరి రెండు దశల్లో ఎన్డీఏ 400 సీట్ల లక్ష్యాన్ని సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం కేవలం 40 సీట్లకే పరిమితమవుతుందని ఎద్దేవా చేశారు. "కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ప్రధాని ఎవరు అవుతారో తెలియదు. హిమాచల్ ప్రదేశ్లో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఆరు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల్లో కమలం పార్టీని గెలిపించాలి. ఎన్డీఏ 400 సీట్లు సాధించడానికి రాష్ట్ర ప్రజలు సహకరించాలి. అభివృద్ధి అనేది బీజేపీకి అలవాటే. పీఓకే గురించి మేం మాట్లాడితే కాంగ్రెస్ నేతలు పాకిస్థాన్ వద్ద అణు బాంబులు ఉన్నాయని భయపెడుతున్నారు. రాహుల్ బాబా మేం మోదీ సేవకులం. మిగతా 2లో



# ప్రశాంతంగా ఆరో విడత పోలింగ్

మొదటిపేజీ తరువాయి

దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కుటుంబ సమేతంగా చాందినీ చౌక్‌లోని సివిల్ లైన్స్‌లోని పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. తూర్పు దిల్లీ ఎంపీ, మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్, బీజేపీ లోక్‌సభ అభ్యర్థి బన్సూరీ స్వరాజ్, ఆమె తండ్రి కౌశల్ స్వరాజ్, కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ దంపతులు హస్తినలో ఓటు వేశారు. దిల్లీ మంత్రులు సౌరభ్ భరద్వాజ్, ఆతిశీ, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బీజేపీ మాజీ అధికార ప్రతినిధి నుపుర్ శర్మ, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆయన భార్య దిల్లీలో ఓటు వేశారు. క్రికెటర్ కపిల్ దేవ్, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ దిల్లీలో ఓటు వేశారు.

హరియాణాలో ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కుటుంబ సమేతంగా అంబాలాలోని మిర్జాపూర్ మార్జాలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మాజీ సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్ కర్నాల్‌లోని ప్రేమ్‌నగర్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త నవీన్ జిందాల్ కుటుంబం కురుక్షేత్రలో ఓటుహక్కు వినియోగించుకుంది. ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ భువనేశ్వర్‌లో ఆయన నివాసం సమీపంలోని ఏరోడ్రోమ్ అప్పర్ ప్రైమరీ స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఝార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ సతీమణి కల్పనా సోరెన్ రాంచీలో ఓటు వేశారు. భారత జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రాంచీలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయన్ను చూసేందుకు పెద్ద ఎత్తున జనం పోలింగ్ కేంద్రానికి వద్దకు తరలిరాగా పోలీసులు కట్టడి చేశారు

# బిడ్డర్లు, రైస్ మిల్లర్లకు మధ్య బాండ్ పేపర్‌తో ఒప్పందం

- అదనంగా రూ.800 కోట్లు వసూలు
- అవి ఎవరి ఖాతాలోకి వెళ్తున్నాయి
- సీఎంకు, కేంద్రానికి కూడా కాపీ పంపిస్తున్నా
- రేవంత్ కు చిత్తశుద్ధి ఉంటే నిజనిర్ధారణ కమిటీ వేయాలి
- సిట్టింగ్ జడ్జితో అయినా విచారణ చేయించాలి
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



విశాలభారతి,స్టేట్ బ్యూరో: సివిల్ సప్లయ్ శాఖలో జరుగుతున్న అవినీతిపై సీబీఐ విచారణ చేపట్టాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా రాష్ట్రానికి కమీషన్ వస్తుందని, అందుకే ఈ అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే నిజనిర్ధారణ కమిటీ వేయాలని, లేదా హైకోర్టు జడ్జితో లేదా సిట్టింగ్ జడ్జితో లేదా రిటైర్డ్ జడ్జితో కానీ కమిటీ వేయాలని ఆయన ఏలేటి పట్టుపట్టారు. లేదంటే తాను నేరుగా సీబీఐకి వివరాలు అందిస్తానని హెచ్చరించారు. తాను చేస్తున్న ఆరోపణలను నిరూపించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రితో పాటు ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రికి తాను దీనిపై లేఖ రాస్తున్నట్లు ఏలేటి చెప్పారు. దీనికి మంత్రి బదులు చెబుతారా? పౌర సరఫరాల శాఖ కమిషనర్ జవాబు చెబుతారా? వారే నిర్ణయించుకోవాలన్నారు. మూడురోజుల నుంచి సివిల్ సప్లయ్ శాఖలో జరుగుతున్న అవినీతిపై మంత్రి సమాధానం చెప్పకపోగా దాటవేస్తున్నారని ఆయన ఫైరయ్యారు. కేవలం శాఖ కమిషనర్ తో ప్రెస్ మీట్ పెట్టించి ఊరుకున్నారని, మంత్రి ఎందుకు తప్పించుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. దీనిపై ప్రశ్నించినందుకు తనపనై కేసు పెట్టించారని, కొందరు నేతలతో ప్రెస్ మీట్ పెట్టి తనపై విమర్శలు చేయించారన్నారు. అందుకే ఈ అవినీతిపై సీఎంకు బహిరంగ లేఖ రాస్తున్నట్లు మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మొత్తం 19 ప్రశ్నలతో కూడిన లేఖ రాశానని, వాటికి మంత్రి సమాధానం చెప్పాలని ఏలేటి డిమాండ్ చేశారు.

ముందుగా అనుకున్న సమయంలో మిల్లర్లు బియ్యం ఇవ్వకుండా మోసం చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ఏలేటి ప్రశ్నించారు. దానివల్ల శాఖ ఎంతో నష్టాల్లో కూరుకుందని, దానికి ప్రభుత్వం ఎంత వడ్డీ చెల్లిస్తోందో సమాధానం చెప్పాలన్నారు. మిల్లర్ల నుంచి రూ.22 వేల కోట్ల బకాయిలు ఎందుకు వసూలు చేయట్లేదని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఇందుకు గల లోపాయికారి ఒప్పందం ఏంటని ఏలేటి నిలదీశారు. జనవరి 25వ తేదీన జీవో రిలీజ్ చేసి, అదే రోజు కమిటీ వేసి, అదే రోజు గైడ్ లైన్స్ ప్రిపేర్ చేసి, అదే రోజు టెండర్ ప్రాసెస్ చేశారని ఆయన పేర్కొన్నారు. ఒక్కరోజులోనే అంత హడావుడిగా ఎందుకు చేయాల్సి వచ్చిందని, దీని వెనుకున్న మతలబేంటని ఏలేటి ప్రశ్నల వర్షం కురిపించారు. మే 15 వరకు సీఎంఆర్ రైస్ ను కొంటామని కేంద్రం చెప్పినా టెండర్ ఎందుకు పెట్టారని, ఆ తర్వాత బయట వారికి అమ్మాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన నిలదీశారు. అలాంటప్పుడు కేంద్రానికి లేఖ ఎందుకు రాశారని, నిందలు మోపేందుకా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. టెండర్ లో రేటు ఫైనల్ చేశాక జల సౌధలో బిడ్డర్లు, కాంట్రాక్టర్లను పిలిపించి మంత్రి, కమిషనర్ చేపట్టిన చీకటి ఒప్పందం ఏంటని ఏలేటి నిలదీశారు. చీకటి ఒప్పందంలో రూ.100 స్టాంప్ పేపర్ పై బిడ్ ఇచ్చిన వారికి, రైస్ మిల్లర్లకు మధ్య ఒక ఎంవోయూను రాయించుకున్నది వాస్తవం కాదా? వారి సంతకాలు పెట్టించుకున్నది వాస్తవం కాదా? అని మహేశ్వర్ రెడ్డి ఆరోపణలు చేశారు. రూ.2007ను రూ.2223 కు పెంచి నాలుగు ఇన్ స్టాల్ మెంట్లలో బిడ్డర్ దగ్గర నుంచి రైస్ మిల్లర్లు కొనుగోలు చేసినట్లు రాయించుకున్నది వాస్తవం కాదా? అని నిలదీశారు. కాంట్రాక్టర్ రూ.2007కు బిడ్డింగ్ చేశాక రూ.2223కు రాయించడానికి గల కారణమేంటని ఏలేటి నిలదీశారు. అదనంగా రూ.216రాయించడం వల్ల 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి అదనంగా దాదాపు రూ.800 కోట్లు వసూలు కానున్నాయని, ఆ డబ్బు ఎవరి ఖాతాలోకి వెళ్లనుందనేది మంత్రి చెప్పాలని ఏలేటి డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు దక్కించుకున్న కాంట్రాక్టర్లకు ఇచ్చిన గడువు కేవలం 90 రోజులేనని, మే 23తో 90 రోజుల గడువు దాటిందని, ఇంకా ధాన్యం సేకరించని వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనేది చెప్పాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. 90 రోజుల్లో కంప్లీట్ చేయాలని చెప్పి వారిపై కనికరం ఎందుకు చూపుతున్నారని, ఎందుకు ఎక్స్ టెన్షన్ చేయాలని చూస్తున్నారో మంత్రి చెప్పాలని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా సన్న వడ్లను కేవలం రూ.2259కి బిడ్డర్లకు అమ్మారని, మళ్లీ వాటిని ఓపెన్ మార్కెట్ లో రూ.5700కు ఎందుకు కొనుగోలు చేస్తున్నారో చెప్పాలని ఏలేటి ప్రశ్నల వర్షం కురిపించారు. బియ్యం మిల్లింగ్ చేసుకుంటే రూ.3500 లోపే ఖర్చవుతుందని, ఆ ధరకు బదులు రూ.5700కు కొనాల్సిన అవసరమేంటన్నారు. 2 లక్షల 20 వేల టన్నుల బియ్యం ఆర్డర్ ఇచ్చారని, దీనివల్ల వచ్చే నష్టాన్ని ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. ఇది రూ.370 కోట్ల కుంభకోణంగా ఆయన వ్యాఖ్యానించారు. ధరలో వ్యత్యాసం వల్ల అదనంగా వస్తున్న ఈ సొమ్ము ఎవరి జేబులోకి పోతోందన్నారు. వీటిపై ప్రశ్నిస్తే తమపై క్రిమినల్ కేసులు పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. అవినీతి జరగలేదని భావిస్తే దాన్ని మంత్రి నిరూపించుకోవాలని, మరి ఎందుకు ఆయన నిరూపించలేకపోతున్నారనేది సమాధానం చెప్పాలన్నారు. తెలంగాణలో ఆర్ యూబీ(రబ్) ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

# జూన్ 12 నుంచి స్కూల్స్ రీ-ఓపెన్

మొదటిపేజీ తరువాయి

229 పనిదినాలు ఉన్నాయని పేర్కొన్నారు. కాగా వచ్చే ఏడాది ఏప్రిల్ 23న ఈ విద్యాసంవత్సరం చివరి వర్కింగ్ డేగా పేర్కొన్నారు. వేసవి సెలవులు 24 ఏప్రిల్ 2025 నుంచి 2025 జూన్ 11 వరకు ఉన్నాయి. పదో తరగతి విద్యార్థులకు వచ్చే ఏడాది జనవరి 10లోపు సిలబస్ పూర్తిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు వచ్చే ఏడాది ఫిబ్రవరి 28లోపు కంప్లీట్ చేయాలని ఆదేశించారు. కాగా ఈ ఏడాది బడిబాట కార్యక్రమాన్ని జూన్ 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు కొనసాగించాలని స్పష్టంచేశారు.

| సెలవులు | |
|---|---|
| దసరా | 12-10-2024 నుంచి 14-10-2024(13 రోజులు) |
| క్రిస్మస్ | 23-12-2024 నుంచి 27-12-2024(5 రోజులు) |
| సంక్రాంతి | 13-01-2025 నుంచి 17-01-2025(5 రోజులు) |
| ఎగ్జామ్ షెడ్యూల్ ఇదే.. | |
| ఫార్మేటివ్ అసెస్ మెంట్(ఎఫ్ఏ 1) | జూలై 31లోపు పూర్తిచేయాలి |
| ఫార్మేటివ్ అసెస్ మెంట్(ఎఫ్ఏ 2) | సెప్టెంబర్ 30లోపు |
| సమ్మెటివ్ అసెస్ మెంట్(ఎస్ఏ 1) | 21-10-24 నుంచి 28-10-2024 |
| ఫార్మేటివ్ అసెస్ మెంట్(ఎఫ్ఏ 3) | డిసెంబర్ 17లోపు పూర్తిచేయాలి |
| ఫార్మేటివ్ అసెస్ మెంట్(ఎఫ్ఏ 4) | టెన్త్ కు వచ్చే ఏడాది |
| జనవరి 29 లోపు/1-9 విద్యార్థులకు వచ్చే ఏడాది ఫిబ్రవ రి 28లోపు | |
| సమ్మెటివ్ అసెస్ మెంట్(ఎస్ఏ 2) | 09-04-25 నుంచి 19-04-25 వరకు |
| టెన్త్ ప్రీ ఫైనల్ | 28 ఫిబ్రవరి 2025లోపు |
| బోర్డ్ ఎగ్జామ్స్ | 2025 మార్చిలో |



హామీలన్నీ అమలు చేస్తే

# రాజకీయ సన్యాసం తీసుకుంటా

ఈటల రాజేందర్

విశాలభారతి,స్టేట్ బ్యూరో: అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ మాటలు తప్ప హామీల అమలు లేదని బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్నింటినీ అమలు చేస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాలు విసిరారు. వరంగల్‌ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. డిక్లరేషన్‌ల పేరుతో ఎన్నికల సమయంలో హడావుడి చేసిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు హామీల అమలును గాలికి వదిలేసిందని మండిపడ్డారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా హామీలను నిలబెట్టుకోలేదని అన్నారు. ఆరు నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క ఉద్యోగం అయినా వచ్చిందా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని నిలదీశారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపించారు. రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న పార్టీలకు ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో గుణపాఠం నేర్పించాలని అన్నారు. నోటుతో ఓటును కొనాలని చూసేవారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

# ప్రశ్నించే గొంతుకనవుతా

- ప్రజలకు మంచి కోసం మేధావులు ఓటు వేయాలి
- ఏనుగుల రాకేశ్ రెడ్డి



విశాలభారతి,స్టేట్ బ్యూరో: తనను గెలిపిస్తే ప్రజల సమస్యలపై పోరాడతానని నల్గొండ వరంగల్ ఖమ్మం ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి అన్నారు. ప్రజల గొంతుకగా ప్రశ్నిస్తానని తెలిపారు. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం నాడు రాకేశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. విద్యావంతులు, మేధావులు భవిష్యత్ గురించి ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రజలకు మంచి కోసం మేధావులు ఆలోచించి ఓటు వేయాలన్నారు. దేశంలో చట్టసభలకు గొప్ప గొప్ప మేధావులు వెళ్లారని, ఇప్పుడు ద్రోహులు, బ్లాక్ మెయిలర్లు పోటీ చేస్తున్నారని రాకేశ్ రెడ్డి అన్నారు. ఉద్యోగులు ఎలాంటి బెదిరింపులు లేకుండా పనిచేయాలని, ప్రశాంతంగా ఎవరి వ్యాపారాలు వారు చేసుకోవాలని.., దీనికి కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని కోరారు. ప్రజల తరపున ప్రశ్నించే వారెవరు? ప్రభుత్వానికి తొత్తులుగా మారెవారెవరు అనేది గ్రహించాలని సూచించారు. తాను రైతు బిడ్డనని, బిట్స్ పిలానీలో గోల్డ్ మెడలిస్టునని చెప్పారు. అమెరికాలో ఏడేండ్లు ఉద్యోగం చేశానని, పుట్టినగడ్డ రుణం తీర్చుకునేందుకు సేవ చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అధికారం కోసం ఎప్పుడూ పాకులాడలేదని, ఒక ఆశయంతో వచ్చినట్లు చెప్పారు. బీజేపీలో ఉన్న కార్యకర్తలు కూడా తనతో పని చేశారని అన్నారు. తాను ఏ పార్టీలో పనిచేసినా ప్రజల పక్షాన ప్రజాసమస్యల కోసం పోరాడుతానని చెప్పారు. సమాజ భవిష్యత్ కోసం ఏ నాయకుడిని ఎన్నుకోవాలనేది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆలోచించాలని కోరారు.



# జూన్ 1 నుంచి ఇంటర్ సప్లిమెంటర్ వాల్యుయేషన్

మూడు విడుతల్లో ప్రక్రియ
ఇంటర్ బోర్డు వెల్లడి

విశాలభారతి,స్టేట్ బ్యూరో: రాష్ట్రంలో ఈనెల 24 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయి. జూన్ 3వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. కాగా వాల్యుయేషన్ ప్రక్రియ జూన్ 1 నుంచి మొదలవ్వనుందని ఇంటర్ బోర్డు అధికారులు శనివారం ఒక ప్రకనటనలో తెలిపారు. మూడు విడుతల్లో ఈ ప్రక్రియ కొనసాగనుండగా మొదటి స్పెల్ జూన్ 1న, సెకండ్ స్పెల్ జూన్ 3, మూడో విడుత జూన్ 5వ తేదీ నుంచి వాల్యుయేషన్ జరగనుంది. వొకేషనల్ వాల్యుయేషన్ ప్రక్రియ జూన్ 1, జూన్ 3 తేదీల్లో ప్రారంభంకానుంది. వాల్యుయేషన్ కు వెళ్లే వారు ఒకరోజు ముందుగానే క్యాంపులో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా ఈసారి గతంలో ఉన్న వాల్యుయేషన్ కేంద్రాలతో పాటు కొత్తగా జగిత్యాల పట్టణంలో సప్లిమెంటరీ మూల్యంకనాన్ని ఏర్పాటు చేశారు. కాగా దీనిపై తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్475 హర్షం వ్యక్తంచేసింది. కేంద్రం ఏర్పాటుకు కృషిచేసిన ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా, ఎగ్జామినేషన్ కంట్రోలర్ జయప్రదకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, కొప్పిశెట్టి సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# గేమ్ జోన్‌లో ఘోర అగ్నిప్రమాదం

మొదటిపేజీ తరువాయి



తర్వాత ప్రమాదానికి గల కారణాలు వెల్లడిస్తామని రాజ్‌కోట్ పోలీస్ కమిషనర్ రాజు భార్గవ్ తెలిపారు. సహాయక చర్యలు పెద్ద ఎత్తున చేపట్టినట్లు చెప్పారు. నగరంలోని మిగతా గేమింగ్ జోన్లకు ఆదేశాలు పంపారు రాజ్కోట్ సీపీ. అన్ని సెంటర్లను మూసి వేయాలని ఆదేశించారు.

## సీఎం స్పందన!

ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ స్పందించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాజ్‌కోట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులంతా తక్షణమే ఘటనా స్థలికి చేరుకొని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ఎక్స్‌గ్రేషియా ప్రకటన

ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించారు ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్. గాయపడిన వారికి రూ.50 వేలు అందించనున్నట్లు తెలిపారు. "మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుంది. ఈ ఘటనను ఇప్పుడే ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) దర్యాప్తు చేయనుంది" అని మరో ట్వీట్ చేశారు సీఎం భూపేంద్ర.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సోనియా

కాంగ్రెస్ సీనియర్ మల్లు రవి



విశాలభారతి,స్టేట్ బ్యూరో: రైతులకు రుణమాఫీ ఆగస్టు 15లోపే చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి తెలిపారు. రాష్ట్రంలో అన్నదాతలు ముఖ్యమంత్రి మాటలు నమ్ముతున్నారని అన్నారు. కర్షకుల కోసం ప్రత్యేకమైన కార్పొరేషన్ తీసుకువచ్చేందుకు ప్రణాళిక చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు గురించి మాట్లాడారు. పది సంవత్సరాలు పూర్తి అవుతున్నందున ప్రత్యేక వాతావరణంలో ఈ ఉత్సవాలను జరిపేందుకు ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ జూన్ 2వ జరిగే కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ హాజరవుతారన్నారని పార్టీ నేత మల్లు రవి తెలిపారు. తెలంగాణ సాధన కోసం పని చేసిన అన్ని పార్టీలను ఆహ్వానించనున్నట్లు వివరించారు. జయ జయహే తెలంగాణ గీతం, సవరించిన రాష్ట్ర చిహ్నం, తెలంగాణ తల్లి రూపాన్ని ఆవిష్కరించనున్నామని అభిప్రాయం వ్యక్తం చేశారు

# కాంగ్రెస్ నిరుద్యోగులను మోసం చేసింది

మొదటిపేజీ తరువాయి

నోటిఫికేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చిందేమీ లేదు. ఇవ్వకపోగా 2 లక్షల ఉద్యోగాల మాట తుంగలో తొక్కారు. జాబ్ క్యాలెండర్ అతిగతి లేదు. 4 వేల నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని భట్టి విక్రమార్క పచ్చి అబద్ధం చెప్పారు అని కేటీఆర్ మండిపడ్డారు.

ప్రభుత్వ ఉద్యోగాలకు నిర్వహించే రాత పరీక్షలకు రూపాయి కూడా ఫీజు తీసుకోనని రేవంత్ అన్నాడు. టెట్ ఫీజును 400 నుంచి 2 వేలు చేశాడు. ఇది వాస్తవం. ఇంకో దారుణం ఏంటంటే.. మేం కష్టపడి పరిశ్రమలు తెస్తే..వాటిని రేవంత్ పాతరేస్తున్నాడు. ఫార్మా సిటీ పేరిట 12 వేల ఎకరాల్లో ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ పెట్టి, ప్రత్యక్షంగా, పరోక్షంగా 5 లక్షల ఉద్యోగాల సృష్టికి రంగమంతా సిద్ధం చేస్తే దానిని కూడా రేవంత్ రద్దు చేశారు. ఫార్మా సిటీని పక్కనపెట్టి.. రియల్ ఎస్టేట్ చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# డ్రగ్స్ అంటేనే భయపడాలి

మొదటిపేజీ తరువాయి

సమకూరుస్తుందన్నారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ మహానగరానికి సంబంధించి వివిధ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో నిర్వహించిన సమీక్షలో సూచించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్ని ఒక యూనిట్గా తీసుకుని విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందించాలని అన్నారు. కేవలం వర్షాకాలంలో మాత్రమే కాకుండా 365 రోజులు పనిచేసేలా వ్యవస్థ ఉండాలని తెలిపారు. ఒక్కో విభాగం నుంచి ఒక్కో అధికారి బాధ్యత వహించేలా వ్యవస్థ ఉండాలని ఆదేశించారు. జూన్ 4లోగా పూర్తి ప్రణాళికను సిద్ధం చేయాలని, నాళాల పూడికతీతలో నిర్లక్ష్యం వద్దని హెచ్చరించారు. పూడిక తీసిన చెత్తను సమీప ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. క్వారీ ఏరియాలను గుర్తించి ఆ ప్రాంతాలకు తరలించేలా చర్యలు ఉండాలన్నారు. కోడ్ ముగిసిన తరవాత ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. హైదరాబాద్ ప్రతిష్ఠ దెబ్బతినేలా వ్యవహరిస్తే సహించేది లేదని చెప్పారు. నిర్లక్ష్యంగా వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. పని చేసే వారిని ప్రోత్సహిస్తాం, అలాగే వారికి ఉన్నత స్థానం కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు.

# యుద్ధ ప్రాతిదికన మేడిగడ్డ మరమ్మతులు

మొదటిపేజీ తరువాయి

మట్టిని పోసి పూడ్చివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, పూర్తిస్థాయి పరిశీలన, బుంగల సమస్య తీరే వరకు ఈ ప్రాంతాన్ని గుర్తులతో నిషేధిత ప్రదేశంగా ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలో పలు చిన్న చిన్న బుంగలు ఏర్పడగా వాటిని సైతం పూడ్చి వేసి పరిశీలన చేస్తున్నారు.

మేడిగడ్డ బ్యారేజీ దిగువన ఏడోబ్లాక్ ప్రాంతంలో భారీగా నీటిఊటలు వస్తున్నట్లు తెలుస్తోంది. నీటిఊటలను గుర్తించి, నీటిని నియంత్రిచడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. బ్యారేజీ దిగువన సీసీ బ్లాక్ అమరిక పనులు కొనసాగిస్తున్నారు. ఏడో బ్లాక్ ప్రాంతంలోకి నీటి ప్రవాహం రాకుండా నీటి మళ్లింపు పనులను చేస్తున్నారు.

శుక్రవారం పనులు చేస్తుండగా 20వ పియర్ వద్ద భారీ బుంగను ఇంజినీరింగ్ అధికారులు గుర్తించారు. ఇందులో మట్టిని పోసి పూడ్చివేశారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, పూర్తిస్థాయి పరిశీలన, బుంగల సమస్య తీరే వరకు ఈ ప్రాంతాన్ని గుర్తులతో నిషేధిత ప్రదేశంగా ఏర్పాటు చేశారు. ఆ



ప్రాంతంలో పలు చిన్న చిన్న బుంగలు ఏర్పడగా వాటిని సైతం పూడ్చి వేసి పరిశీలన చేస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ దిగువన ఏడోబ్లాక్ ప్రాంతంలో భారీగా నీటిఊటలు వస్తున్నట్లు తెలుస్తోంది. నీటిఊటలను గుర్తించి, నీటిని నియంత్రిచడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. బ్యారేజీ దిగువన సీసీ బ్లాక్ అమరిక పనులు కొనసాగిస్తున్నారు. ఏడో బ్లాక్ ప్రాంతంలోకి నీటి ప్రవాహం రాకుండా నీటి మళ్లింపు పనులను చేస్తున్నారు.

# అణుబాంబులకు అస్సలు భయపడం

మొదటిపేజీ తరువాయి

అణుబాంబులకు భయపడం. పీఓకే భారత్కు చెందిన భూభాగం. దాన్ని స్వాధీనం చేసుకుంటాం" అని అమిత్ షా హిమాచల్ ప్రదేశ్లో ఉనాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో వ్యాఖ్యానించారు. పాక్ మాజీ మంత్రికి కౌంటర్ ఇచ్చిన కేజ్రీవాల్ భారతదేశ సార్వత్రిక ఎన్నికలు, దేశ అంతర్గత వ్యవహారాల్లో తలదూర్చిన పాకిస్థాన్ ఎంపీకి దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. భారతదేశ వ్యవహారాల్లో తల దూర్చకుండా 'మీ దేశం సంగతి మీరు చూసుకోండి' అంటూ ఘాటుగా బదులిచ్చారు. 'మా దేశ సమస్యలను మేం పరిష్కరించుకోగలం' సార్వత్రిక ఎన్నికల ఆరో విడతలో భాగంగా అరవింద్ కేజ్రీవాల్, తన కుటుంబసభ్యులతో కలిసి దిల్లీలో ఓటు వేశారు. అనంతరం ఓటు వేసినట్లు సిరా వేళ్లను చూపుతూ ఉన్న ఫొటోను తన అధికారిక ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ఈ పోస్ట్కు పాకిస్థాన్ మాజీ మంత్రి చౌధరి ఫహద్ హుస్సేన్ రీపోస్ట్ చేశారు. ద్వేషం, అతివాద భావజాలంపై శాంతి, సామరస్యం విజయం సాధించాలని కామెంట్ పెట్టారు. దానికి ఇండియా ఎలక్షన్స్ అనే హ్యాష్ ట్యాగ్ను జత చేశారు. దీనిపై అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. 'చౌధరి సాహిబ్ మా దేశ సమస్యలను నేను, నా దేశ ప్రజలు పరిష్కరించుకోగలం. ఈ విషయంలో మీ సలహాలేం మాకు అక్కర్లేదు. అసలే మీ దేశం పరిస్థితి అంతంతమాత్రంగా ఉంది. ముందు దాని సంగతి చూడండి. భారత్లో ఎన్నికలు అనేవి మా అంతర్గత వ్యవహారం. ప్రపంచంపైకి ఉగ్రవాదాన్ని ఎగదోసే మీలాంటి వారి జోక్యాన్ని మా దేశం ఏమాత్రం సహించదు' అని కేజ్రీవాల్ పోస్ట్ చేశారు. మళ్లీ కేజ్రీవాల్ పోస్ట్‌పై స్పందించారు ఫవాద్ హుస్సేన్. 'సీఎం సాబ్ సార్వత్రిక ఎన్నికలు మీ అంతర్గత వ్యవహారం. కానీ మీరు తీవ్రవాదాన్ని వ్యతిరేకిస్తారని ఆశిస్తున్నాను. పాకిస్థాన్లో పరిస్థితి కొంత ఇబ్బందికరంగానే ఉంది. అయితే ఎవరు ఎక్కడున్నా మెరుగైన సమాజం కోసం ప్రయత్నించాలి' అని పోస్ట్లో పేర్కొన్నారు.

## 'కేజ్రీవాల్‌కు అండగా పాకిస్థాన్!'

ఆప్ అధినేత అవినీతి రాజకీయాలకు పాకిస్థాన్ కూడా మద్దతుగా నిలిచిందని కేజ్రీవాల్పై బీజేపీ విమర్శలు గుప్పించింది. దేశ శత్రువులతో కేజ్రీవాల్ చేతులు కలిపినట్లు బీజేపీ ముందు నుంచే చెబుతోందని దిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్ దేవా ఆరోపించారు. కేజ్రీవాల్కు పాకిస్థాన్ మద్దతుగా ఉందని ఫవాద్ హుస్సేన్ వ్యాఖ్యలను బట్టి తెలుస్తోందని వ్యాఖ్యానించారు.



బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజ్ పనులను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించడం జరిగింది




## మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

- ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- ప్రధాన కూడళ్ళలో చెత్త వేస్తే రూ.5000 జరిమానా
- నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న జిహెచ్ఎంసి

**పటాన్ చెరు, విశాలభారతి:** హైదరాబాద్ మహా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని పటాన్ చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేష్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాదు మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి జిహెచ్ఎంసి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోందని పటాన్ చెరు సర్కిల్ సానిటేషన్ అధికారులు తెలిపారు. జిహెచ్ఎంసి నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో హైదరాబాద్ మహానగర ప్రజలందరూ భాగస్వాములు కావాలని గ్రేటర్ అధికారులు పిలుపునిచ్చారు. పటాన్ చెరు సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్లలోనీ ప్రధాన కూడళ్లలో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా చెత్తను వేసే 58 పాయింట్లును గుర్తించామన్నారు. గత 20 రోజుల క్రితం ప్రారంభమైన ఈ స్పెషల్ డ్రైవ్ లో ఇప్పటికే 20 చెత్త పాయింట్లలో చెత్తను వేయడాన్ని అరికట్టామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ ముగిసే లోపు మిగతా చెత్త పాయింట్లలో సైతం పూర్తిగా నిర్మూలిస్తామని అధికారులు తెలిపారు. ప్రజలను చైతన్య పరచడానికి చెత్త తరచుగా వేసే పాయింట్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా చెత్తను వేసే సమయంలో గుర్తించి రూ ఐదు వేల రూపాయల జరిమానాలు విధిస్తామన్నారు. ఇప్పటికే పటాన్ చెరు సర్కిల్ లోని డివిజన్లలో అక్రమంగా చెప్తాను వేసిన వారిపై జరిమానాలు సైతం విధించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు మారకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పటాన్ చెరు సర్కిల్సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేష్ హెచ్చరిస్తున్నారు. సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్ల ప్రజలందరూ విధిగా తమ చెత్తను, చెత్త సేకరించి వాహనాలకు అందించాలని సూచించారు. లేనిపక్షంలో జిహెచ్ఎంసి తీసుకుని చట్టపరమైన చర్యలకు గురికాక తప్పదన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది, స్వయం సహాయక గ్రూపులకు సంబంధించిన ఆర్పీలు సంయుక్తంగా పట్టణంలోని ఇంటింటికి తిరిగి చెత్తను పారవేసే విధి విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దాంతోపాటు పటాన్ చెరు పట్టణంలోలి ప్రధాన కూడళ్లలో జిహెచ్ఎంసి అధికారులు గుర్తించిన చెత్త పాయింట్లు వద్ద ప్రజలు చెత్తను వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దాంతోపాటు ప్రతి పాయింట్ వద్ద ముగ్గులు సైతం వేస్తున్నారు. పట్టణంలోని మార్కెట్ రోడ్డు లో గల ఓ వైన్ షాప్ దగ్గర, గౌతమ్ నగర్ కాలనీ, శాంతినగర్, జెపి కాలనీలోని ఓ దేవాలయం వద్ద గల పాయింటు తో పటు అన్ని చెత్త పాయింట్ల వద్ద ప్రజలు ఎవరు అక్రమంగా చెత్త వెయ్యకుండా స్వయం సహాయక బృందాల ఆర్పీలు, గ్రేటర్ సానిటేషన్ సిబ్బంది చాలా సీరియస్ గా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సెట్రి జవానులు పవన్ కుమార్, మహేష్, జిహెచ్ఎంసి వర్కర్ సాయికుమార్, వాడి ఇంచార్జ్ భరత్, ఆర్పీలు ఎల్.సునీత, విజయలక్ష్మి, సత్యవతి, మాధవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.




## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

-- మూసాపేట కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చున్నుపాష

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ పరిధి ఆంజనేయ నగర్ కాలనీలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపం వద్ద శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మూసాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడు చున్ను పాష ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా షుగర్, థైరాయిడ్, సాధారణ చికిత్సలు నిర్వహించారు. అదే విధంగా అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చున్ను పాష మాట్లాడుతూ మూసాపేట పరిసర ప్రాంతాలలో ప్రతి వారం బస్తీలలో వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహ్మద్ ముస్సి , డాక్టర్ రజిత, ప్రవీణ్, శ్రీకాంత్ , రాకేష్ , సాయి, , కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్క పెంటయ్య, మోయిజ్, తూము సచిన్ కుమార్, టీంకు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ



**ఇబ్రహీంపట్నం , విశాలభారతి:** తాళం వేసిన ఇల్లే లక్ష్యంగా చేసుకొని దొంగలు దోపిడీ చేసిన సంఘటన హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ఏ. నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి గ్రామానికి చెందిన జక్కర్త శివకుమార్ శుక్రవారం ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లి శనివారం ఉదయం స్వగ్రామానికి రాగా ఇంటి తాళం, బీరువా పగలగొట్టి ఉంది. బీరువాలోని 25 తులాల వెండి, అరతులం బంగారం, 10 వేల నగదును దొంగలు ఎత్తుకు పోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.







## ఆలయంలో ప్రత్యేక పూజలు

**పటాన్ చెరు,విశాలభారతి:** వరదరాజు స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిఢవిల్లాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆకాంక్షించారు. గజ్వేల్ నియోజకవర్గం మార్కుక్ మండలం వరదరాజుపురంలో వరదరాజ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన రథోత్సవంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరదరాజ స్వామి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే జాతరలు ఉత్సవాలతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొని ప్రజల మధ్య ఐక్యమత్యం వెల్లివిరిస్తుందన్నారు. ఆ వరదరాజు స్వామి ఆశీస్సులతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంటు తో కలుపుకుని అత్యధిక పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంటాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## పార్కుల నిర్వహణ జిహెచ్ఎంసి చేపట్టాలి

- కాంగ్రెస్ నేతల పార్కుల సందర్శన - ప్రజాధనంతో పార్కులు నిర్మించి నిర్వహణ మరిచిన అధికారులు
- అసాంఘిక కేంద్రాలుగా కేపీహెచ్ బీ కాలనీ పార్కుల్లో యదేచ్ఛగా కార్యక్రమాలు.
- అసాంఘిక కార్యకలాపాలు చేపడుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో పలు పార్కులను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల బృందం శనివారం పార్కులను సందర్శించి పరిశీలించారు. పార్కుల నిర్వహణ బాధ్యతలు జీహెచ్ఎంసి చేపట్టాలని, వివిధ ప్రాంతాల్లో పార్కుల్లో ఉన్న సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాల కోసం పేరుతో హౌసింగ్ బోర్డ్ కాలనీలో అవసరాలు లేనప్పటికీ ఖాళీ స్థలాలను కమిషన్ల కోసం పార్కులను నిర్మించారని అన్నారు. నిర్మించిన పార్కుల నిర్వహణ జీహెచ్ఎంసి ఆధ్వర్యంలో జరగాలని కాగా ఇక్కడ మాత్రం బీఆర్ఎస్ నాయకులు పార్కులో తిష్టవేసి వాడుకుంటున్నారని ఆరోపించారు. అంతేగాక కేపీ హెచ్బీ ఫ్లాట్స్ ప్రాంతంలో పార్కుల్లో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, వీటిపై పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి అంటే ప్రజాధనంతో నిర్మించి పట్టించుకోకుండా ఉండడం కాదని, గత ప్రభుత్వ హయంలో పార్కుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు వేచించి టెండర్లు పిలిచి కమిషన్ల కోసం నిర్వహణ బాధ్యత మరిచి పోయార ని, వెంటనే జీహెచ్ఎంసి అధికారులు పార్కులను పరిశీలించి ప్రజా అవసరాలను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఈ విషయమై తాము జీహెచ్ఎంసి అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని శేరి సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, 114 కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రాజు, మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి, ఫణీంద్ర కుమార్, నాగమల్లేశ్వరరావు, బాబ్జి, నితీష్ కుమార్ గౌడ్, కిరణ్, సాయి తేజ గౌడ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను గెలిపించండి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేసి, రాష్ట్ర వనరులను దోచుకుని కేసీఆర్ కుటుంబం ఒక్కటే బాగుపడిందని మాజీ మంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. తెలంగాణను నాశనం చేసింది మీరు కాదా? అని కేటీఆర్, హరీశ్రావులను ఉద్దేశించి ప్రశ్నించారు. లిక్కర్ స్కామ్లో కవిత రూ.వందల కోట్ల అవినీతికి పాల్పడి ఇప్పుడు తీహాడ్ జైల్లో ఊచలు లెక్క పెడుతున్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతల అవినీతి, అక్రమాలు ప్రజల ముందు పెడతామని హెచ్చరించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ జనగామ జిల్లా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడారు. కేంద్రమంత్రి కిషన్రెడ్డి పత్రిక సమావేశాలు పెట్టి బీజేపీకి ఓటేయాలని అడుగుతున్నారని, తెలంగాణలో ఆ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 6 మాసాలు కూడా కాలేదని, కేంద్రంలో బీజేపీ వచ్చి 10 సంవత్సరాలు అయినా తెలంగాణకు ఒరగబెట్టింది ఏమీ లేదని శ్రీహరి ధ్వజమెత్తారు. కిషన్రెడ్డి ఐదు సంవత్సరాలుగా రాష్ట్రానికి ఏం చేశారని మండిపడ్డారు. బీజేపీ నేతలు సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలని అన్నారని, కనీసం 20 లక్షల ఉద్యోగాలైన ఇచ్చారా? అని ప్రశ్నించారు. మళ్లీ ఆ పార్టీ ఏ ముఖం పెట్టుకొని తెలంగాణ నిరుద్యోగ యువతను ఓటు అడుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 4 తర్వాత ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనున్నారని తెలిపారు. తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఆయనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

'ఒకవైపు కేటీఆర్, మరోవైపు హరీశ్రావు ఊరూవాడ తిరుగుతున్నారు. లోక్సభ ఎన్నికల్లో కూడా ఇంతలా ప్రచారం చేయలేదు. కానీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం బ్రహ్మాండంగా తిరుగుతున్నారు. ఒక్కసారి కేటీఆర్, హరీశ్రావు ఆలోచించుకోవాలి. తెలంగాణకు అడుగడుగునా అన్యాయం చేసి రాష్ట్ర వనరులను దోచుకుని కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే బాగుపడి రాష్ట్రాన్ని నాశనం చేసింది మీరు కాదా అని అడుగుతున్నా. కల్వకుంట్ల కవిత ఈరోజు లిక్కర్ స్కాంలో ఇరుక్కొని వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి తిహాడ్ జైల్లో ఉన్నారు.



## గ్రూప్1 పరీక్ష పోస్టుపోన్ చెయ్యాలి

- చటారి దశరథ్

**సికింద్రాబాద్ విశాలభారతి:**
వచ్చేనెల 9న గ్రూప్ వన్ పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికలకు అభ్యర్థులు అంతా కూడా దూరమయ్యే ప్రమాదం ఉన్నది కనుక అట్టి పరీక్షలను పోస్ట్పోన్ చేసి ప్రజాస్వామ్యంలో పట్టభద్రులకు ఓటు హక్కును వినియోగించుకునే స్వేచ్ఛను కల్పించాలని కేంద్ర ఎన్నికలసంఘం అధికారులను కలిసిన ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో విద్యార్థులకు నిరుద్యోగులకు అభ్యర్థులకు అనుగుణంగా పనిచేయాల్సినటువంటి టీఎస్పీఎస్సీ ఈరోజు కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాస్త ఉన్నది గతంలో విద్యార్థులుగా గ్రూప్1 అభ్యర్థులుగా మేము ఇచ్చినటువంటి వినతి పత్రాలను కూడా చత్త బుట్టలో పడేసి కాలయాపన చేస్తూ ఈరోజు విద్యార్థులను పట్టభద్రులను ఎన్నికలకు దూరం చేసే కుట్ర చేస్తా ఉన్నది. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేదు గనుకనే నిరుద్యోగుల లోపల ఉన్నటువంటి తీవ్ర వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తది కాంగ్రెస్ పార్టీ యొక్క అభ్యర్థికి వ్యతిరేక ఓట్ శాతం పెరుగుతుందనే ఒక అభద్రతతో ఈ కుట్రకు తెరలేపింది. కాబట్టి ఎన్నికల సంఘం ప్రత్యేక చొరవతో ఈ యొక్క పరీక్షను పోస్ట్ పోన్ చేసి ఎన్నికల్లో పట్టబద్రులు అంతా కూడా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్స్వీ నాయకులు బిల్లు నాగరాజు యాదవ్, నాగేందర్రావు, అవినాష్ పాల్గొన్నారు.

## మీ దేశం సంగతి మీరు చూసుకోండి

- మీ మద్దతు మాకు ఏం అక్కర్లేదు
- పాకిస్థాన్ ఎంపీకి కేజ్రీవాల్ సమాధానం

**విశాలభారతి ఢిల్లీ:**



మా వ్యవహారాల్లో తల దూర్చకుండా.. మీ దేశం సంగతి మీరు చూసుకోండి' మీ మద్దతు ఏం అక్కర్లేదంటూ పాకిస్థాన్ ఎంపీకి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ఆరోవిడతలో భాగంగా అరవింద్ కేజ్రీవాల్, తన కుటుంబసభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సంబంధిత చిత్రాన్ని తన అధికారిక ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ పోస్ట్ను పాకిస్థాన్ మాజీ మంత్రి, ఎంపీ చౌధరి ఫహద్ హుస్సేన్ రీపోస్ట్ చేస్తూ.. ద్వేషం, అతివాద భావజాలంపై శాంతి, సామరస్యం విజయం సాధించాలని కామెంట్ పెట్టారు. దానికి ఇండియా ఎలక్షన్స్ అనే హ్యాష్ ట్యాగ్ జత చేశారు. దీనిపై అరవింద్ కేజ్రీవాల్ వెంటనే స్పందించారు. ''చౌధరి సాహిబ్.. మా దేశ సమస్యలను నేను, నా దేశ ప్రజలు పరిష్కరించుకోగలం. ఈ విషయంలో మీ సలహాలేం మాకు అక్కర్లేదు. అసలే మీ దేశం పరిస్థితి అంతంతమాత్రంగా ఉంది. ముందు దాని సంగతి చూడండి. భారత్లో ఎన్నికలు అనేవి మా అంతర్గత వ్యవహారం. ప్రపంచం పైకి ఉగ్రవాదాన్ని ఎగదోసే మీలాంటి వారి జోక్యాన్ని మా దేశం ఏమాత్రం సహించదు'' అంటూ అరవింద్ కేజ్రీవాల్ పోస్ట్ చేశారు.







## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

- కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో విజయం ఖాయం
- మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు(గజ్వేల్), విశాలభారతి:** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.శనివారం గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి వాడకు అభివృద్ధి లక్ష్యంతో పాలనను కొనసాగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికి ఐదు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలందరికీ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ తమ గ్రామాలలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో స్థానిక సంస్థల్లో సైతం ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు ప్రజల మద్దతు చూరగోనెల పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భూమ్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మామిడాల శ్రీనివాస్, నరసింహారెడ్డి, సలీం, కృష్ణ రెడ్డి, గాడిపల్లి భాస్కర్, మామిండ్ల కృష్ణ,నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల స్థాయి నాయకుడు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .



# తీన్మార్ మల్లన్నను గెలిపించండి

- ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించండి
- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి

**కురవి, విశాలభారతి:** బలహీనుల బలమైన గొంతుకగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే తీన్మార్ మల్లన్న ను ఎమ్మెల్సీగా గెలిపించాల్సిందిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కురవి సిపిఐ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశం లో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మతోన్మాద విచ్చన్నర రాజకీయాలు చేస్తున్న బిజెపి కి, నియంతృత్వ విధానాలతో పాలన చేసిన బిఆర్ఎస్ అభ్యర్థులకు పట్టభద్రుల ఎన్నికలలో విద్యావంతులు తగిన బుద్ధి చెప్పి, ప్రజా పాలనతో నిర్మాణాత్మకమైన విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీని బలపరచడానికి, సిపిఐ మద్దతు ఇస్తున్న తీన్మార్ మల్లన్న్ను గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ కురవి మండల కార్యదర్శి కరణం రాజన్న, పోలెపాక వెంకన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న,తురక రమేష్, బసవ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.





# మూడంచెల భద్రతా ఏర్పాటు

- భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- స్ట్రాంగ్ రూమ్ లో ఉన్న ఈవీఎంలపై ప్రత్యేక నిఘా
- కౌంటింగ్ సిబ్బందికి, పోలింగ్ ఏజెంట్స్ కి మార్గాలు వేరువేరు
- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్ఓ, జిల్లా ఎన్నికల అధికారి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**పటాన్ చెరు,విశాలభారతి:**పటాన్ చెరు సమీపం లోని రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాలలో జూన్ 4న జరుగనున్న జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలోని భద్రత ఏర్పాట్ల మధ్య స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ లను ఒక్కొక్కటిగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. కేంద్రం వద్ద పోలీస్ భద్రతను, సీసీ కెమెరాల పనితీరును, కంట్రోల్ రూమ్ రికార్డు లను, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను, స్ట్రాంగ్ రూమ్ కంట్రోల్ రూమ్ రికార్డులను, కంట్రోల్ రూమ్ రికార్డు లను ఆమె పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత కట్టుదిట్టమైన ఏర్పాట్లనుతో పాటు, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బందికి సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో బారికేట్లు ఏర్పాట్లు పూర్తయ్యాయని, కౌంటింగ్ సిబ్బందికి, పోలింగ్ ఏజెంట్స్ కి వేరువేరుగా మార్గాలు సిద్ధం అయ్యాయని ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంగ్టి తహసీల్దార్ విష్ణు సాగర్, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈఈ రవీందర్, సెర్వేయర్ కోటేశ్వరావు, డిఎస్పి సత్తయ్య, సీఐ నయీముద్దీన్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024 25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగిలి ఉన్న సీట్లు భర్తీ కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని యాచారం మండల కేంద్రంలోనీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య శనివారం ఓ ప్రకటనలో కోరారు. [హైద్రాబాద్ , రంగారెడ్డి తూర్పు] రీజియన్ పరిధిలోని నాన్ సివోఈ శంషాబాద్ కళాశాలలో) ఎంఈసి, సిఈసీ కందూకూర్, కొందుర్గు కళాశాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ పరిధిలోనే నాన్ సివోఈ విద్యాలయాల్లో ఎం.పి.సి, బై. పీ.సి, ఎం.ఈ.సి, సి.ఈ.సి హెచ్.ఈ.సి, ఒకేషన్ (వృతివిద్యా) కోర్సుల్లో ప్రవేశం పొందడానికి ఈ ఏడాది పదోతరగతి పరిక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్ లో tgswreis.ac.in వెబ్సైట్లో రూ.100 చెల్లించి దీరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 24 నుంచి 31వ తేది వరకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారని శంషాబాద్ ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య తెలిపారు...



# ఎరువులను సకాలంలో ప్రభుత్వం సబ్సిడీపై అందించాలి

- న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హెచ్ లింగన్న

**గార్ల, విశాలభారతి:** రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై ప్రభుత్వం అందించాలని జూన్ నెలలో పే రైతులకు రుణమాఫీ చేయాలని రైతాంగానికి సరిపడా విత్తనాలను వెంటనే ఇవ్వాలని, న్యూడెమోక్రసీ కార్యాలయంలో సూత్రపు మనోహర గార్ల లో జరిగిన ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ యంత్ర పరికరాలను 50 శాతం సబ్సిడీ పైన అట్లాగే దళిత గిరిజన చిన్న సన్నకారు రైతాంగానికి ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలంటూ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేసి నూతన రుణాలను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకం అందరికీ ఇవ్వాలని దాని ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పకృతి విలయతాండవం వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ సదస్సులో న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు నాయకులు మట్టపల్లి వీరభద్రం బి మంగీలాల్ సిహెచ్ గణేష్ వాంకుడోత్ సక్రు ఇస్లావత్ భద్రాజి తదితరులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- శాలువాతో సన్మానించిన మాజీ ఎంపీటీసీ చేగొండి శ్రీనివాసరావు

**భద్రాచలం, విశాలభారతి:** మాజీ ఎంపిటిసి చేగొండి శ్రీనివాసరావు పుత్రిక స్పందన పుట్టినరోజు వేడుకలకు హాజరై దీవెనలు అందించిన భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సేవకుడు ప్రజా ఉద్యమాల్లో సురుకైన పాత్ర పోషించి ఎంపీటీసీగా ప్రజలకు అనేక సేవలందించిన చేగొండి శ్రీనివాసరావు వారి పాప స్పందన బర్తడే కి ముఖ్య అతిథిగా నన్ను పిలవడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. వారి పాప స్పందన ఆయురారోగ్యాలతో ఉన్నత చదువులు చదవాలని సందర్భంగా ఆమె ను దీవించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి శ్రీనివాసరెడ్డి తాళ్ల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నిర్వహణకు 340 మంది సిబ్బంది

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

**సూర్యాపేట, విశాలభారతి:** శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సమర్థవంతంగా నిర్వహించేందుకు మెటీరియల్ సంసిద్ధంగా ఉంచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ పోలింగ్ మెటీరియల్, ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిషప్షన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నిక కు 340 మంది సిబ్బందిని నియమించాని, 16 రూట్ల వారీగా 71 కేంద్రాల్లో ఆదివారం పోలీస్ బందోబస్తు నడుమ వాహనాల్లో నియమించిన పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని తెలిపారు. నాలుగు నియోజక వర్గాల్లో లోని 71 కేంద్రాల్లో ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 19 సమస్యాత్మక కేంద్రాల్లో గట్టి నిఘా ఉంచాని అన్ని చోట్లా వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నమని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి సి.ఈ. ఓ అప్పారావు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, ఆర్.డి.ఓ వేణు మాధవ్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, ఏ.ఓ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగానికి సెలవు

- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు



**సూర్యాపేట, విశాలభారతి:** రాష్ట్ర శాసన మండలి ఎన్నికలలో బోనఫైడ్ ఓటర్లుగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగానికి ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు మేరకు ప్రత్యేక క్యాజువల్ సెలవు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావు తెలిపారు. జిల్లాల్లోని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోలింగ్ రోజు ఈ నెల 27 న ప్రత్యేక క్యాజువల్ సెలవు మంజూరు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. 27న పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని తెలిపారు. నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ ప్రకారం పోలింగ్ రోజున ప్రవేట్ సంస్థలకు సెలవు ఇచ్చే అవకాశం లేకపోవడంతో డ్యూటీ షిఫ్ట్ లలో మార్పులు చేయాలని పేర్కొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను పూర్తి చేయాలి

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**పటాన్ చెరు,విశాలభారతి:**అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. శనివారం పటాన్ చెరు మండలం, పాశమైలారం గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల, సంగారెడ్డి మండలం, రాజంపేట లోని ఉర్దూ మీడియం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ప్రాంగణాలలో అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా చేపడుతున్న పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల కింద వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాలల ఆవరణలో చేపట్టిన పనులను పరిశీలిస్తూ మొదటి ప్రాధాన్యతగా మౌలిక సౌకర్యాలు అయిన మంచి నేటి సౌకర్యం, టాయిలెట్స్ మరమ్మత్తులు, విద్యుత్తు పనులను చేపట్టాలన్నారు. పాఠశాలల్లో చేపట్టవలసిన పనులను మంజూరు అయిన నిధుల ద్వారా పక్కగా పనులు చేపట్టాలని ఆమె తెలిపారు. చేపడుతున్న పనులన్నీ నాణ్యతగా ప్రమాణాలు కలిగి ఉండాలని అన్నారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటిని ఎప్పటికప్పుడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఇంజినీరింగ్ విభాగ అధికారులు డీఈ రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఏంఈఓలు వెంకటరత్నం, వెంకట నర్సింహులు, హెచ్ఏం లింబాజీ, ఇంజినీరింగ్ శాఖాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించండి

**నూతనకల్, విశాలభారతి:** ఎర్రపహాడు గ్రామంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ నెల 27న జరిగే నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టబద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసితీన్మార్ మల్లన్న భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు లింగాల రామచంద్రయ్య గౌడ్ కోరారు ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు పొదిల వెంకటయ్య , లింగాల వెంకన్న గౌడ్ ,చిర్రా శ్రీనాథ్ గౌడ్, జలగం గౌతమ్, పట్టభద్రులు పిల్లలమర్రి మల్లయ్య, అనంతుల రామకృష్ణ, షేక్ అంజాద్ పాషా, మునిగడప వేణుచారి ,జలగం సరస్వతి, మద్దెల మధు, జలగం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పట్టభద్రులు.. పొట్టకూటికే దిక్కులేదు



**మహబూబాబాద్, విశాలభారతి:** ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నాయకుల స్వార్థం వల్ల ఏర్పడింది తప్ప సాధారణ ఎన్నిక కాదు సాధారణంగా ఉప ఎన్నిక అనేది పదవిలో ఉన్న వ్యక్తి మరణించిన లేదా ఏ కారణం చేత అయిన చట్టబద్ధంగా పదవి కోల్పోతే తప్ప ఉప ఎన్నిక రాదు. అలాంటిది ఈ ఎన్నిక బిఆర్ఎస్ నాయకుల స్వార్థం వల్ల ఏర్పడింది. గత పదేండ్లు అధికారంలో ఉన్న బీజేపీ, బిఆర్ఎస్ లు ఏనాడు కూడా విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదు పదేండ్ల కాలంలో ఏ నాయకుడు కూడా ఈ ఉమ్మడి మూడు జిల్లాల్లో ఉన్న కాకతీయ, నాగార్జున యూనివర్సిటీలను సందర్శించింది లేదు, పట్టించుకున్న దాఖలాలు లేవు నేడు రాజకీయ పబ్బం గడపడంకోసం విద్యార్థుల, నిరుద్యోగుల ఓట్లు దండుకోవడం కోసం సామ, దాన, భేద,దండోపాయలు ప్రయోగిస్తున్నారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా వీళ్ళకు బుద్ధిచెప్పడం ఖాయం అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ఈ పట్టభద్రుల ఎన్నికకు చాలా తేడా ఉంటది ఆ ఎన్నికల్లో సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, రుణమాఫీలు వంటి ఆచరించని ప్రమాణాలు చేసి అబద్ధపు హామీలతో గద్దెనెక్కుతారు. కాని పట్టభద్రులకు ఉన్న గొప్ప అవకాశం ఎటువంటి రాజకీయ ప్రలోభాలు లేకుండా తమ సమస్యల పట్ల అవగాహన ఉన్న నాయకుణ్ణి ఎన్నుకోవచ్చు. ముఖ్యంగా పదేండ్ల కాలంలో విద్యా వ్యవస్థను, ఉద్యోగి తను కుంటుపడేసిన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధిచెప్పాలి ఈ పార్టీల తరుపున పోటీ చేస్తున్న ఏ నాయకుడు కూడా అధికారంలో ఉండి పట్టభద్రుల పక్షాన కొట్లాడి, ప్రశ్నించిన పాపాన పోలేదు వీళ్ళకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు పేరుకు మాత్రమే పట్టభద్రులు ఇటువంటి ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే ప్రభుత్వాలకు, ప్రతిపక్షాలకు, నాయకులకు పట్టభద్రులు గుర్తొస్తరు తప్పితే మిగతా సమయాల్లో పట్టించుకునే నాధుడే ఉండడు కడుపుల తలకాయ పెట్టుడు కాళ్ళు మొక్కుడు ఎన్నికలు అయ్యాక జుట్టుపట్టుకోవడం వీరి నైజాం కాబట్టి సమస్యలపైన అవగాహన ఉన్న వ్యక్తులకు, ప్రజాస్వామిక వాదులకు ఓటు వేస్తే సభలో మన గళం వినిపించడానికి అవకాశం ఉంటుంది. ఈ ప్రభుత్వాల అసమర్థత వల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వయసు గడుస్తున్న పెళ్ళిళ్ళు కాక తల్లిదండ్రుల మీద గుదిబండగా మారి నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.



# తీన్మార్ మల్లన్నను గెలిపించండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపు

**సూర్యాపేట, విశాలభారతి:** నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న శాసనమండలి ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థికి పట్టభద్రులు పట్టం కట్టాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో లౌకిక విలువలు, ప్రజాస్వామ్యం కోసం, ఇండియా బ్లాక్ భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామన్నారు. విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, యువతి, యువకులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటేసి గెలిపించాలని మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు. తీన్మార్ మల్లన్న గెలవడం ద్వారా యువతి, యువకుల కు ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెరుగుతాయనిఅన్నారు.అవకాశవాద రాజకీయాలకు పాల్పడే వారిని ఓడించి నిరంతరం ప్రజా సమస్యలపై గల మెత్తె తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఇన్ఫర్మేషన్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:**హయత్ నగర్ డివిజన్ లోని ఇన్ఫర్మేషన్ కాలనీలో పర్యటించి కాలనీ సమస్యలను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో సిసి రోడ్ సదుపాయం లేకపోవడంతో వర్షాలు పడిన ప్రతిసారి గుంతలు ఏర్పడి వాహనదారులకు కాలనీ వాసులకి ఇబ్బందికరంగా తెలపడంతో, స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ రావడం వలన డివిజన్ లోని పలు అభివృద్ధి పనుల్లో కొంత ఆలస్యం జరుగుతుందని , అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఇన్ఫర్మేషన్ కాలనీలో నూతన సిసి రోడ్ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రిని కలిసిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్,విశాల భారతి.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో శనివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్మూర్ నియోజకవర్గ సమస్యలను, అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి వినయ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.





# నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- షాపుల్లో రిజిస్టర్లు, బిల్ బుక్కులు పక్కగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

**వనపర్తి విశాల భారతి:** నాణ్యత లేని నాసి రకం విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తే నిత్యావసర వస్తువుల చట్టం 1955, వ్యవసాయ సాంకేతిక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ హెచ్చరించారు. శనివారం ఐ.డి.ఒ.సి లోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు, ఎరువుల డీలర్లు, వ్యవసాయ అధికారులకు వానాకాలం 2024 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. రైతులు కష్టపడి లాభదాయక వ్యవసాయం చేసేందుకు కృషి చేస్తారని, వారికి వ్యవసాయ అధికారులు కావచ్చు, డీలర్లు కావచ్చు సరైన సలహాలు సూచనలు ఇచ్చి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు వాడే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలు పరిశీలించి ఎలాంటి పంట వేయాలి, పాటించాల్సిన పద్ధతులు ఎంటి అనేవి రైతుకు వివరించాలని ఆదేశించారు. డీలర్లకు ప్రభుత్వం తరఫున ఖచ్చితంగా ప్రోత్సాహం ఉంటుందని, నిబంధనలు పాటించకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. సబ్సిడీ ఎరువులను ఖచ్చితంగా ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాల్సి ఉంటుందన్నారు. ప్రతి డీలర్ షాప్ లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్, రైతులకు ఎరువుల సరఫరా రిజిస్టర్ లు విధిగా నిర్వహించాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి డి. చంద్రశేఖర్ మాట్లాడుతూ.. దళారులు రైతుల వద్దకు వచ్చి తక్కువ ధరకు మేలు రకం విత్తనాలు ఇస్తామని ప్రచారం చేస్తుంటారని ఇలాంటి వారిని రైతుకు నమ్మవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన రిజిస్టర్డ్ డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనాలని ప్రతి ప్యాకెట్ పైన లేబుల్ తో పాటు కంపెనీ పేరు, గడువు పూర్తి తేదీలను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

**భీమదేవరపల్లి విశాల భారతి** వానాకాలం సాగు నేపథ్యంలో నకిలీ విత్తనాల విక్రయాలపై అప్రమత్తంగా ఉండాలని మండలంలోని వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు రైతులకు సూచనలు అందజేశారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రసీదు లేకుండా లూజు ప్యాకింగ్ విత్తనాలు విక్రయించరాదన్నారు. లైసెన్స్ ఉన్న ఫర్టిలైజర్ షాపు వద్దకు వెళ్లి కొనుగోలు చేయాలని రసీదు తీసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే షాపు యాజమాన్యులకు అమ్మిన ప్రతి ఒక్క వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, రైతుల పట్ల ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే వారిపై పిడియాక్టు కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.





# ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని ఇటీవల మృతి చెందిన ఓ కుటుంబానికి పెద్ది వసంత గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ నాయకులు ఉష కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి శనివారం బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వసంత గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలో రాబోయే రోజుల్లో సేవ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, పూర్ణచందర్, మధు, స్వర్ణలత, రాజకుమార్, కాంతారావు, నాగరాజు, హరికృష్ణ, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# తీసుకున్న ధాన్యాన్ని ఎఫ్. సి. ఐ ఇవ్వాల్సిందే..

- లేని పక్షాన మిల్లర్ల ఆస్తులు జప్తి చేస్తాం
- జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

**వనపర్తి విశాల భారతి:** రబీ 202021, ఖరీఫ్ 202122 కు సంబంధించిన సి.యం.ఆర్ ధాన్యం ఎఫ్.సి. ఐ కి నిర్ణీత గడువులోగా ఇవ్వని మిల్లర్లు వెంటనే ప్రభుత్వానికి డబ్బులు కట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో ధాన్యం సేకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ 202021, ఖరీఫ్ 202122 కు సంబంధించిన సి.యం.ఆర్ ధాన్యం ఎఫ్.సి. ఐ. కు సకాలంలో ఇవ్వనందున తీసుకున్న ధాన్యం కు సంబంధించి ప్రభుత్వానికి డబ్బులు జమ చేయాలని లేని పక్షంలో రెవెన్యూ రికవరి యాక్టు ద్వారా ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని కరాఖండిగా తేల్చి చెప్పారు. 202223, 202324 కు సంబంధించి మిల్లర్ల నుండి ఇవ్వాల్సిన ధాన్యం యుద్ధ ప్రాతపదికన ఎఫ్.సి. ఐ కి అందించాలని సూచించారు. ప్రభుత్వం నుండి వరి ఇచ్చినందున మిల్లు ఆడించి బియ్యం ఇవ్వాల్సిన బాధ్యత మిల్లర్ల పై ఉందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, డి.యం. సివిల్ సప్లై ప్రవీణ్, మిల్లర్లు, సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విశాలభారతి ఎఫెక్ట్.. స్పందించిన అధికారులు

**అనంతగిరి, విశాలభారతి:** మండలపరిధి నుంచి బొజ్జగూడెం గ్రామానికి వెళ్లే సమీపంలో రోడ్డు పక్కన చెత్త కుప్పలు పేరుకపోతున్నాయి. దుర్వాసన వెదజల్లుతుందనే విశాలభారతిలో వచ్చిన కథనానికి అనంతగిరి ఎమ్మార్వో రవికుమార్ స్పందించి శనివారం వాటిని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ చెత్తాచెదారం హానికరమైనది ప్రజలకు ఎటువంటి అనారోగ్య పరిస్థితులు రాకుండా సూచనలు తీసుకుంటామని తెలిపారు. పంట పొలాలకు చెత్తాచెదారం వల్ల మూర్ఖునీటి సమస్యలను కూడా పరిశీలిస్తామని చెప్పారు. గ్రామాల వెంట చెత్తను వేయకుండా జాగ్రత్తలు వహిస్తామని చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెత్తచెదారం, వ్యర్థాలు పదార్థాలు ఇకపై వేయకుండా బాధ్యతలు వహిస్తామని తెలిపారు.


రోడ్డుపై చెత్త చెదారం.. అవస్థలు పడుతున్న ప్రజలు



# టియుడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**చిగురుమామిడి, విశాల భారతి:** జూన్ నెలలో 19, 20న ఖమ్మంలో నిర్వహించే టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ పిలుపునిచ్చారు.చిగురుమామిడి టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల అడహాక్ నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నగునూరు శేఖర్ ను జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అధ్యక్షుని శాలువాతో ఘనంగా కమిటీ సభ్యులు సత్కరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి స్వీట్లు అందజేశారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) దేశంలోనే అతిపెద్ద పాత్రికేయ సంఘమన్నారు. జర్నలిస్టుల అక్రిడియేషన్లు, హెల్త్ కార్డులు, నివేషణ స్థలాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. త్వరలోనే రాష్ట్ర నూతన కమిటీ అనంతరం జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. చిగురుమామిడి మండలానికి జిల్లా స్థాయిలో సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జేరిపోతుల వెంకటస్వామి,మార్త ప్రకాష్,ఎండీ రఫీ,ఆడహాక్ మండల కమిటీ కన్వీనర్ పత్తెం రమేష్ పటేల్,సభ్యులు తదితరులు ఉన్నారు.



# లీక్ అవుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్

- గొండ్రియాల-చిమిర్యాల వెళ్లే దారిలో అవస్థలు పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు

**అనంతగిరి, విశాలభారతి:** జిల్లా మూ అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియలచిమిర్యాల వెళ్లే దారిలో మిషన్ భగీరథ పైప్ లైన్లు లీకేజ్ గురించి గుంటల తోమి వారం రోజులైనా సిబ్బంది పట్టించుకోవడం లేదు. రోడ్డు పక్కన ప్రమాదంగా ఉన్న గుంటలు చూసి వాహనదారులు ఎప్పుడు ఏం ప్రమాదం సంభవిస్తుందోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. అలాగే మండలంలోని మిషన్ భగీరథ గ్రేడ్ అధికారుల నిర్లక్ష్యం వైఖరితో గత కొన్ని రోజులుగా అనేక గ్రామాలు నీటి ఎద్దడితో అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజు ఒక్క ట్యాంకును రెండుసార్లు నీళ్లు ఫీల్ చేసి ఇవ్వాల్సి ఉండగా, గ్రిడ్ అధికారులు రోజుకు ఒక్క ట్యాంకు కూడా నింపే పరిస్థితి లేదు. స్పెషల్ ఆఫీసర్లు ఉన్నప్పటికీ ఏ ఒక్క గ్రామానికి పర్యవేక్షించకుండా కిందిస్థాయి సిబ్బందితో కాలం వెళ్లబుచ్చుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ ఒకసారి మండలంలో గ్రిడ్ అధికారులు ఏ మేరా ట్యాంకులకు సరఫరా చేస్తున్నారు. గ్రామపంచాయతీలో వారి యొక్క రిజిస్టర్ చెక్ చేస్తే తెలుస్తోంది. తక్షణమే చర్యలు తీసుకోగలరని మండల ప్రజలు కోరుతున్నారు.

# జూన్ లోపే రైతు రుణమాఫీని అమలు చేయాలి

- అఖిల భారత రైతుకూలీ సంఘం అధ్యక్షులు మామిడాల బిక్షపతి డిమాండ్

**గూడూర్, విశాలభారతి:** మండలంలోని స్థానిక వాసవి కళ్యాణ మండపంలో అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గం పిలుపులో భాగంగా ఏఐకేఎంఎస్ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక డిప్యూటీ తహసిల్దార్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మామిడాల బిక్షపతి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈసారి వ్యవసాయ సీజన్ ముందస్తుగానే ప్రారంభమైంది. ఇప్పటికే వర్షాలు పడటంతో రైతులు దుక్కులు తయారు చేసుకుని విత్తనాల వెతుకులాటలో పడ్డారు. లాబాపేక్షే లక్ష్యంగా పనిచేసే ప్రైవేట్ విత్తన సంస్థల ప్రచార ఉచ్చులో పడి వారి పుచ్చు విత్తనాలతో ప్రతి సంవత్సరం రైతులు తీవ్రంగా నష్టపోతున్న విషయం తెలిసిందే. నకిలీ విత్తనాల వలన పైర్లకు అనేక రకాల చీడపీడలు, కొత్త కొత్త వైరస్ లు సోకి పంట చేతికి రాని స్థితిని రైతులు ఎదుర్కొంటున్నారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి కోలుకోకుండా నష్టపోయిన రైతులు ఆత్మహత్యల బారిన పడుతున్నారని. ప్రతి సంవత్సరం ఇదే తంతు రొటీన్ గా జరుగుతున్నా తగిన విత్తన ప్రణాళికను రూపొందించి నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించటంలో పాలకులు విఫలం అవుతున్నారు. పైగా ప్రతిష్టాత్మకంగా పనిచేస్తున్న భారత విత్తనాభివృద్ధి సంస్థ (ఐ సిఏఆర్) ను నిర్వీర్యపరిచి కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం బలిపెట్టే చర్యలకు పూనుకున్నారు. ఫలితంగా విత్తన సరఫరాలో ప్రైవేటు కంపెనీలు ఆధిపత్యం సంపాదించి 70 శాతానికి పైగా విత్తనాలను వారే సరఫరా చేస్తున్న స్థితి ఏర్పడింది. రైతాంగం నష్టాల్లో కూరుకుపోవడానికి ఇది ప్రధాన కారణంగా పనిచేస్తున్నది. విత్తన రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని పూర్తిగా నిషేధించాలి. నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వమే 75 శాతం సబ్సిడీపై సరఫరా చేయాలని దొడ్డు రకం వరికి కూడా బోనస్ డబ్బులు ఇవ్వాలనివారు అన్నారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య. జడ సీతారామయ్య సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు బూర్కా వెంకటయ్య, కొట్టెం అచ్చన్న, గజ్జి లింగన్న, ఊకె పద్మ, శివారపు శ్రీధర్, మోకాళ్ళ మురళీకృష్ణ, ఈ శ్రీశైలం, గట్టి సురేందర్,గజ్జి సోమయ్య పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీ తో గెలిపించాలి

- ఎంపిటిసి మీసాల ఉపేందర్



**పాలకీడు, విశాలభారతి:** ఈ నెల 27 న జరుగనున్న నల్గొండ ఖమ్మం వరంగల్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిత్రపక్షాలు, బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న వరుస సంఖ్య 2 కు ఎదురుగా గడిలో పోలింగ్ సిబ్బంది యిచ్చే పెన్నుతో మాత్రమే 1 అంకె వేయాలని యింకా ఎవరికి ఏ విధమైన 2, 3 తదితర ప్రాధాన్య ఓటు వేయవద్దని, ఎలాంటి టిక్ గాని 1 అంకె పై రాతలు, గుండు సున్నాలు పెట్టకుండా 1 అని మాత్రమే అంకె వేయాలని తెలంగాణా పట్టభద్రులు, ఉద్యోగస్తులు ఆల్ పెన్షనర్స్ & రిటైర్డు పర్సన్స్ లకు ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు ఆయన నాగిరెడ్డి గూడెం ఆవాస గ్రామం బెట్టేగూడెం లో పట్టభద్రులు ఎలా ఓటు వేయాలి అని మొబైల్ వీడియో ద్వారా పట్టభద్రుల కు అవగాహన కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ గత మ్యానిఫెస్టోలో సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని మాట యిచ్చి నెరవేర్చలేదు అని ,ప్రజాప్రతినిధుల వేతనానికి ఆదాయపు పన్ను లేదు కానీ, పెన్షనర్ల కిచ్చే జీవనభృతి పై ఆదాయపు పన్ను విదిస్తున్నది అని, రాజ్యాంగాన్ని రద్దు చేసే ఆలోచనలో వుంది అని ,16 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ వ్యక్తులకు రుణమాఫీ చేసింది కాని సామాన్యునికి ఒరగబెట్టింది ఏమి లేదు అని,ప్రతి కుటుంబ ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామన్న బీజేపీ నేటికీ జమ చేయలేదు అని,నల్లధనాన్ని భారత్ కు తెప్పిస్తానన్న మాటలు నీటి మూటలే అయ్యాయి అని ,పాత పెన్షన్ విధానం అమలు చేయకపోగా అమలు చేసే రాష్ట్రాలకు గ్రాంట్లు తదితరాలు నిలిపివేసి ఇబ్బందులకు గురిచేసింది అని , ఈ పి ఎస్ పెన్షనర్లకు, కోల్ మైన్స్ పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ చేయకపోగా హయ్యర్ పెన్షన్ పై సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పు అమలు చేయక హయ్యర్ పెన్షన్ యివ్వడానికి నిరాకరించి కోర్టులో పిటీషన్ వేసింది అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఆయా వయసులో ప్రవేశించిన నాటి నుండే ఆడిషినల్ క్వాంటం యివ్వాలని గౌహతి, యితర రాష్ట్రాల హైకోర్టులు, సుప్రీంకోర్టు తీర్పు యిచ్చినప్పటికి, యివ్వలేమని కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేసింది అని,సీనియర్ సిటిజెన్లకు రైలు ప్రయాణ ఛార్జీలలో రాయితీ ఎత్తివేసింది అని ,అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ చేస్తున్నది అని,రైతులకు నష్టం చేసే నల్ల చట్టాలను అమలు చేయడానికి ఒడిగట్టి,వీరోచిత రైతుల పోరాటంతో తాత్కాలికంగా నిలుపుదల చేసిందని ఇప్పటికి రైతు ధాన్యానికి గిట్టుబాటు ధర ప్రకటించలేదు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది అని అవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్గిరెడ్డి సైదిరెడ్డి, మంద సైదులు, ఇంజమూరి రాములు, ప్రసంగిమంద శ్రీను, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# భూదాన్ భూములను కాపాడండి

- స్థానిక తాసిల్దార్ కి గ్రామస్తులు వినతి
- ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోని తాసిల్దార్
- చిన్న గూడూరు తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలి

**చిన్నగూడూర్, విశాలభారతి:** గ్రామంలో వున్నా భూదాన్ భూములను ప్రభుత్వం పరిరక్షించాలని శనివారం చిన్నగూడూర్ గ్రామస్తులు స్థానిక తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. చిన్నగూడూర్ గ్రామం లోని 170 సర్వే నెంబర్ లో గల సుమారు నాలుగెకరాల పది గుంట ల భూదాన్ భూమి పేదల కోసం భూదాన్ వారికి విరాళం ఇవ్వగా ప్రస్తుతం కొందరు దాన్ని ఆక్రమించి కోర్టుకు సైతం తప్పుడు కాగితాలు సమర్పించి పట్టా చేసుకోవాలని చూస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. చిన్నగూడూర్ గ్రామం లో వున్నా భూధన్ భూములను వెలికి తీసి పేదలకు పంచాలి అని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేసారు.ఈ ఫిర్యాదులో వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,జాగటి సూరయ్య, మెతుకు రాజేశ్వర్ రెడ్డి, వీరస్వామి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.



# MLC ఎన్నికలో రాకేష్ రెడ్డిని మెజారిటీతో గెలిపించాలి

- బి ఆర్ యస్ యూత్ లీడర్ పెరుమాళ్ళ సతీష్.

**పాలకీడు, విశాలభారతి:** ఈ నెల 27 తేదీన జరగబోయే MLC ఎలక్షన్ లో భాగంగా మీ మొదటి ప్రాధాన్యత ఓటు ఏనుగులు రాకేష్ రెడ్డి గారికి వేయాలి అని ఈ రోజు యల్లపురం గ్రామంలో పట్టబద్రుల కు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. బ్లాక్ మెయిలర్ తీన్మార్ మల్లన్న ఆయన సొంత పబ్లిసిటీ కోసం చాలా మంది అమాయకుల నుండి వందల కోట్ల రూపాయలు వసూలు చేసి 46 కేసులు ఉన్న మల్లన్నకు ఎవరు ఓటు వేయొద్దు చాలా గొప్పగా చదువుకున్న ఏనుగుల రాకేష్ రెడ్డి గారు ఇప్పటివరకు ఒక్క కేసు లేకుండా ఉన్నాడు కావున ఏనుగుల రాకేష్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి.



# ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకే మద్దతు

- **గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గెస్ట్ లెక్చరర్ల సంఘం అధ్యక్షుడు దామెర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్**

**హైద్రాబాద్, విశాలభారతి:** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్) కు ప్రభుత్వ జూనియర్ కళాశాలల అతిథి అధ్యాపకుల సంఘం (గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్) శనివారం నాడు జరిగిన ఆన్లైన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయం ప్రకారం సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు దామెర ప్రభాకర్, దార్ల భాస్కర్ లు మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో గత 10 సంవత్సరాలుగా గెస్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్నా కూడా ప్రతీ సంవత్సరం చాలీ చాలని వేతనాలతో ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా.. సకాలంలో రెన్యూవల్ చేయడంలో జరుగుతున్న జాప్యం, వివిధ కారణాలతో డిస్టర్బ్ ఐన లెక్చరర్ల రీ అడ్జస్ట్ మెంట్, అదనపు పోస్టుల మంజూరు, బడ్జెట్ విడుదల, ఇతర సమస్యల గురించి తీన్మార్ మల్లన్న దృష్టికి జూనియర్ కాలేజ్ గెస్ట్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర కమిటీ తీసుకెళ్ళగా ప్రభుత్వం తరపున తప్పకుండా న్యాయం చేస్తానని, జూనియర్ కాలేజ్ గెస్ట్ లెక్చరర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించి, వేతనాలను పెంచేలా, ప్రతీ సంవత్సరం ఆటో రెన్యూవల్ అయ్యేలా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఇతర మంత్రుల సహకారంతో గెస్ట్ లెక్చరర్ల సమస్యలను పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ కె మహేష్ కుమార్, కోశాధికారి బండి కృష్ణ, ఉపాధ్యక్షులు ఎం. బాబురావు, ఎల్. శ్రీకాంత్, ఎం.దేవయ్య, ఎ.రమేష్ రెడ్డి, జి. శ్రీవిద్య, ఎస్.అరుణ, కె.వెంకటేష్, ఎం రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.





# సేంద్రీయ పద్ధతిలో కూరగాయల సాగు

- **ప్రజలకు ఆరోగ్యాన్ని అందించాలని యువకుడి తపన**

**ఆర్మూర్, విశాల భారతి** రసాయనిక ఎరువులు ఉపయోగించి పండించిన కూరగాయలతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. సేంద్రీయ పద్ధతిలో సహజసిద్ధంగా కూరగాయలను సాగు చేస్తూ అందరికీ ఆరోగ్యాన్ని పంచాలనే ఉద్దేశంతో కూరగాయలవైపు యువరైతు మొగ్గు చూపారు. బిందు సేద్యంతో నీటి తడలను అందిస్తూ సాగు చేస్తున్నారు. సోలార్ సిస్టంతో పంట కల్పిస్తున్నారు. వినియోగదారుడికి కావలసిన కూరగాయలు అందించడం జరుగుతుంది. ఇతర ప్రాంతాల నుండి కొందరు ఇక్కడికి వచ్చి కూరగాయలను కొనుగోలు చేస్తున్నారు. అందరిలా కాకుండా వినూత్న పద్ధతిలో ఆలోచించి నూతన సాగు పద్ధతులను అవలంబిస్తూ మిశ్రమ ఫలితాలతో వ్యవసాయం చేస్తున్నాడ

**నూతన విధానానికి శ్రీకారం:**
నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గ్రామానికి చెందిన గాజుల గంగారెడ్డి తన కున్న సొంత వ్యవసాయ భూమిలో కూరగాయలను సాగు చేస్తున్నారు. జీవనోపాధి కొరకు విదేశాలకు వెళ్లి వచ్చాడు. ప్రకృతి వ్యవసాయం ద్వారా గుర్తింపు సొంతం చేసుకోవాలని ఆలోచనతో కూరగాయల సాగును ఎంచుకున్నాడు. ముఖ్యంగా టమాట, వంకాయ, బీరకాయ, పొన్నగంటి కూర, మెంతికూర లాంటివి సాగు చేస్తున్నాడు. గంగారెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో గోవులను పెంచుకుంటున్నారు. ఎలాంటి రసాయనిక మందులు వినియోగించకుండా కేవలం గో ఆధారిత పకృతి వ్యవసాయ పద్ధతిలోని కూరగాయలను పండిస్తున్నారు.

# ఐపీఎల్ లో హైదరాబాద్ టీం గెలవాలని ప్రత్యేక పూజలు

**ఇందల్ వాయి విశాల భారతి:** ఆదివారం జరిగే ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ హైదరాబాద్ వర్సెస్ కోల్కతాతో తెలపడనుంది. కావున ఫైనల్ మ్యాచ్ లో హైదరాబాద్ టీమ్ గెలవాలని ఇందల్ వాయి ఆరెంజ్ ఆర్మీ టీమ్ చరిత్ర గల రామాలయంలో ప్రధాన అర్చకులు కందాలై గోపాల చారి కుమారస్వామి, దీపక్ పంతులు ఆధ్వర్యంలో అర్చన జరిపించడం జరిగింది. రామయ్య కృపతో హైదరాబాదు టీం విజయం సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయ్ ఆరెంజ్ ఆర్మీ అభిమానులు లోకాని గోపీ, మెండే అశోక్, మాను, విశాల్, సందీప్, బబ్లు, అరుణ్, అరవింద్, అనిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# పేద ప్రజలకు అన్నదానం

**సూర్యాపేట, విశాలభారతి:** ఆర్థికంగా వున్న ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఎంతో కొంత పేద వారికి సహాయ సహకారాలు అందించాలని వాసవి వనితా క్లబ్ సూర్యాపేట అధ్యక్షురాలు పసుపర్థి జ్యోతి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో పేద ప్రజలు అడ్డా కూలీలకు వాసవి వనితా క్లబ్ సభ్యులు పారెపల్లి వెంకన్న,జ్యోతి ల కుమారుడు ఎన్నారై మహేష్, శ్రావణిల కుమారుడు శ్రీహన్ రెండవ పుట్టిన రోజు సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న వారు మాట్లాడుతూ వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహకారంతో ఎన్నో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెండ్లి రోజు వేడుకలు ఎంతో అట్టహాసం గా జరుపుకోకుండ పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా తమ సేవలు అందించాలని తెలిపారు. శ్రీహన్ తల్లి దండ్రులు తన కుమారుడి పుట్టిన రోజు పేద ప్రజలమధ్య జరుపుకొని సుమారు 500 మందికి అన్న దానం నిర్వహించడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సీనియర్ నాయకులు పసుపర్థి కృష్ణమూర్తి, పారేపల్లి వెంకన్న, జ్యోతి, మహేష్, శ్రావణి, శ్రీహాన్,పద్మ, నీరజ తదితరులు పాల్గొన్నారు.



# గర్రెపల్లిలో భూసార పరీక్షలు

**సైదాపూర్, విశాల భారతి** మండలంలోని గర్రెపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా(బిసిఐ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. బిసిఐ క్షేత్ర సిబ్బంది రఘు, ఎడ్ల సోని, రజిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగ రఘు మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల ఆరోగ్యస్థితి తెలుసుకోవడం కోసం, నేలలో ఉన్న నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థ్యం తెలుసుకొని వాటి ఫలితాలు ఆధారంగా శాస్త్రవేత్తలు సూచించిన మోతాదులో సూచించిన పద్ధతులు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి గ్రామ రైతులు 60 మంది వరకు పాల్గొని భూసార పరీక్షలు చేయించుకున్నారు. ఇప్పటి నుండి 10 రోజుల వరకు సైదాపూర్ మండలంలోని (బీసీఐ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం ప్రాజెక్టు నిర్వహించే గ్రామాలలో భూసార పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.



# విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

- **వ్యవసాయ అధికారి యండి అఫ్జల్ పాషా**

**భీమదేవరపల్లి విశాల భారతి** విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి యండి అఫ్జల్ పాషా సూచించారు. మండలంలోని భీమదేవరపల్లి, కొప్పూరు కొత్తకొండ ధర్మారం చంట యపల్లి గ్రామంలో రైతులకి వానాకాలం వ్యవసాయ సాగుకు సంబదించి పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రైతులు విడిగా ఉన్న విత్తనాలను కొనుగోలు చేయకూడదని అన్నారు. విత్తనాలను లైసెన్సు ఉన్న డీలర్ దుకాణాలలో మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు విత్తన సంచికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఏ కంపెనీ, రకం, గడువు తేదీ, లాంటి నెంబర్ పరిశీలించి కొనుగోలు చేయాలని సూచించారు. ఖాళీ విత్తన సంచులను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్, నాగరాజు, బిందు, పంచాయతీ కార్యదర్శులు ధర్మేందర్, రాజేంద్రప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, అనిల్ నాయక్ రైతులు పాల్గొన్నారు.



# చెరువులో పది లక్షల విలువ చేసే చేపలు మృతి

- **కారణమైన చేపల కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి**
- **కుడ కుడ మత్స్య సహకార సంఘం నాయకులు**

**సూర్యాపేట, విశాలభారతి:** జిల్లా కేంద్రంలోని కుడ కుడ గుండ్లకుట చెరువులో చేపల కాంట్రాక్టర్ అనాలోచిత నిర్ణయంతో రూ. 10 లక్షల విలువచేసే చిన్న, పెద్ద చేపలు మృత్యువాత పడ్డాయని కుడ కుడ మత్స సహకార సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడ కుడ గుండ్లకుంట చెరువులో శనివారం ఈ విషయమై మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షులు కొన్నెబోయిన వెంకన్న విలేకరులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాల పాటు చేపల కాంట్రాక్టర్లు షేక్ ఖలీల్, జహీర్ లు చెరువును లీజుకు తీసుకున్నట్లు తెలిపారు. మరో 15 రోజుల్లో లీజు గడువు ముగుస్తుండడంతో కాంట్రాక్టర్ శుక్రవారం రాత్రి వరకు చేపలు పట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం చెరువులో నీరు ఉండడంతో చేపలను పైకి లేపేందుకు బ్లీచింగ్ మోతాదుకు మించి చల్లడంతో చేపలు మృత్యువాత పడ్డాయని పెద్ద చేపలు మాత్రమే కాకుండా చిన్న పిల్లలు కూడా మృతి చెందాయనీ అన్నారు. పిల్ల చేపలు పెరిగితే మత్స్యకారులకు ఆదాయం వస్తుందని ఇప్పుడు అవి కూడా చనిపోవడంతో తాము దిక్కుతోచని స్థితిలో ఉన్నామన్నారు. చేప పిల్లలు చనిపోయాయి మాకు తగిన నష్టపరిహారం చెల్లించాలని కాంట్రాక్టర్ను కోరితే రూపాయి కూడా ఇవ్వను మీకు చేతనైంది చేసుకోమని దురుసుగా సమాధానం చెబుతున్నాడన్నారు. ఈ విషయమై తాము పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొనేబోయిన పున్నయ్య, కార్యదర్శి ఈదయ, శ్రీను, నాగరాజు, ఉప్పలయ్య, సత్యనారాయణ, భారతమ్మ, నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.



# రైతులు విత్తన కొనుగోలులో జాగ్రత్త తీసుకోవాలి

**సైదాపూర్, విశాల భారతి** ఎల్కతుర్తి మండలంలోని గోపాల్ పూర్, జిల్గుల గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారి, డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ (బిసిఐ)ఉత్తమ పత్తి యాజమాన్య పథకం సిబ్బంది రఘు,లత విత్తనాల కొనుగోలు విషయంలో వేసవి దుక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి తిరుపతి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గరనే విత్తనాలు కొనుగోలు చేయాలని, దుకాణదారుని చిరునామా, పేరు, సీడ్ లైసెన్స్ నంబరు, జిఎస్టి నంబరు, మొదలగునవి ఉన్న రసీదును మాత్రమే అంగీకరించాలని రసీదు పై విత్తన కంపెనీ పేరు విత్తన రకంపేరు,లాట్ నెంబరు,గడువు తేదీ డీలర్ సంతకము తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవడం ద్వారా జన్యు స్వచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువైనప్పుడు తగిన పరిహారం కోరే హక్కు రైతుకు ఉంటుందని తెలపారు. ఉత్తమ పత్తి యాజమాన్య పథకం క్షేత్ర సిబ్బంది రఘు మాట్లాడుతూ రైతులు వేసవి దుక్కులు, భూసార పరీక్షలు చేసువాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# ధరణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**

**వనపర్తి విశాల భారతి:** జిల్లా వ్యాప్తంగా ధరణికి వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కారం పురోగతిని ఆన్లైన్ లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తహాశీల్దార్లు, ఆర్డీవో లాగిన్ కు వచ్చిన ధరణి దరఖాస్తులు క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఎప్పటికప్పుడు కలెక్టర్ లాగిన్ కు పంపించాలని సూచించారు. ఇందులో కలెక్టర్ వెంట ఆర్డీవో పద్మావతి, కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# ఓట్ల లెక్కింపు బాధ్యతగా నిర్వర్తించాలి

- **అదనపు రెవెన్యూ కలెక్టర్ నగేష్**



**వనపర్తి విశాల భారతి:** జూన్ 4న నాగర్ కర్నూలు జిల్లాలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ లెక్కింపును సజావుగా నిర్వహించేందుకు సిబ్బంది తమ బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. శనివారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గ కౌంటింగ్ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ ల ద్వారా మొదటి స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణకు హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది తమ కౌంటింగ్ బాధ్యతలు నిబంధనలకు అనుగుణంగా నిర్వర్తించాలని సూచించారు. కౌంటింగ్ లో సిబ్బంది పాటించాల్సిన నియమాలు, కౌంటింగ్ చేసే విధానం పై మాస్టర్ ట్రైనర్ లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ రమేష్ రెడ్డి, కిషన్ నాయక్ కౌంటింగ్ సిబ్బందికి ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ.వి.యం నోడల్ అధికారి పూర్ణాచందర్, టేబుల్ సూపర్వైజర్ లు, సహాయకులు, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

- **మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

**సూర్యాపేట, విశాలభారతి:** నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.

శనివారం జిల్లా కేంద్రంలోని కుడకుడ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్లికార్జున ఐరన్ అండ్ హార్డ్ వేర్ షాప్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన, నమ్మకమైన వస్తు సేవలను వినియోగదారులకు అందించాలని సూచించారు. యువత స్వశక్తితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ప్రోప్రైటర్లు కోన పవన్ తేజ్, కోన హిమతేజ్ మాట్లాడుతూ తమ షాప్ నందు బిల్డింగ్, అగ్రికల్చరల్, వెల్డింగ్ మెటీరియల్స్, పెయింట్స్, టార్పలీన్స్, డోర్ ఫిట్టింగ్స్, మిషనరీ లభించనున్నట్లు తెలిపారు. సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలు తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేణారెడ్డి, దిలీప్ రెడ్డి, నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, వెంకన్న, కోన మల్లయ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# అధికృత డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలి

- **నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటాం**



**ఆర్మూర్, విశాల భారతి** వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అదికృత డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి జోష్నా భవాని తెలిపారు. శనివారం నందిపేట మండలంలోని విత్తన దుకాణాలను తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. మందులు కొనుగోలు చేసిన రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, రోజువారి స్టాక్ బుక్ రిజిస్టర్ లో విత్తన విక్రయ వివరాలను పొందుపరచాలని సూచించారు. స్టాక్ బోర్డ్, ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలుదారులకు కనిపించే విధంగా ప్రదర్శించవలెనని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదు తప్పనిసరి తీసుకొని విత్తన ప్యాకెట్, బిల్లు పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్యాక్ చేసిన, లేబుల్ చేసిన విత్తనాలను కొనుగోలు చేయాలని, లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు.

# ఆగని మద్యం అమ్మకాలు

- **ప్రభుత్వ నిబంధనలు బేఖాతార్**
- **ఎలక్షన్ కోడ్ వైన్ షాపులకు వర్తించవా**

**పాలకీడు, విశాలభారతి:** 10 దాటితే వైన్స్ షాప్ లు ఓపెన్ చేయకూడదని రూల్స్ ఉన్న. వైన్ షాప్ ఓపెన్ చేయడంలో అంతర్యమేమటీ. ఇప్పటికే గ్రామాల్లో బెల్టు షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు. నిబంధనలకు విరుద్దంగా టైమ్ దాటినా మద్యం అమ్ముతున్నా చర్యలేవి,ఈ తాతంగం అంతా అధికారులకు తెలియదా తెలిసే అధికారులకు సహకరిస్తున్నారావైన్ షాపులపై నిఘా కరువైందని ఆరోపిస్తున్న మండలం ప్రజలు నిభందనలు అతిక్రమిస్తున్న, సమయపాలన పాటించని వైన్స్ లపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# నటసింహం బాలకృష్ణ చేతుల మీదుగా "సత్యభామ" ట్రైలర్ రిలీజ్

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా "సత్యభామ". నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. "మేజర్" చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. జూన్ 7న "సత్యభామ" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు నటసింహం బాలకృష్ణ చేతుల మీదుగా ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నటసింహం బాలకృష్ణ మాట్లాడుతూ - ఎలక్షన్ క్యాంపెయిన్ వల్ల 45 రోజులుగా కెమెరాను చూడలేదు. ఇన్ని రోజులు మిస్ అయిన ఆ సందడి అంతా ఈరోజు సత్యభామ ఈవెంట్ లో చూస్తున్నాను. సత్యభామ ట్రైలర్ లాంఛ్ కు అతిథిగా రావడం సంతోషంగా ఉంది. చిత్ర దర్శకుడు సుమన్ చిక్కాల, నిర్మాతలు బాబీ తిక్క, శ్రీనివాసరావు, సమర్పకులు శశికిరణ్ తిక్క..అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. వీళ్లకు ప్రొడక్షన్ తో పాటు డిస్ట్రిబ్యూషన్ లోనూ అనుభవం ఉంది. వీళ్లంతా కలిసి అవురమ్ ఆర్ట్స్ అనే సంస్థను స్థాపించడం. సినిమాలు నిర్మించడం సంతోషంగా ఉంది. ఉగాది పచ్చడిలా సినిమా ఇండస్ట్రీలోని అన్ని అనుభవాలు వీరికి తెలుసు. ఆ అనుభవంతోనే సత్యభామ అనే సూపర్ హిట్ సినిమా చేశారని నమ్ముతున్నాను. సత్యభామ అనే పేరులోనే ఒక వైబ్రేషన్ ఉంది. పారిజాతపహరణం సమయంలో శ్రీకృష్ణుడి వెంట ఉన్నది సత్యభామ. ఆమె వెంట ఉంటే విజయం ఖాయం. సత్యభామ అనే పేరు వుమెన్ ఎంపవర్ మెంట్ కు ప్రతీకగా చెప్పకోవాలి. శ్రీకృష్ణుడికి ఎందరు భార్యలు ఉన్నా సత్య తన చెప్పచేతల్లో ఆయనను పెట్టుకుంది. మహిళలు ఈ రోజు పురుషుల కంటే అన్ని రంగాల్లో ముందడటం సంతోషకరం. భగవంత్ కేసరిలో నేను బనో బేటీకో షేర్ అని అంటే కాజల్ సత్యభామ సినిమాతో బనో కాచీకో షేర్ అంటూ ఫైట్స్ చేసింది. ఆర్టిస్టులు వైవిధ్యమైన చిత్రాలు చేయాలి. కాజల్ సత్యభామతో ఆ ప్రయత్నం చేసింది. విష్ణు కెమెరా పనితనం బాగుంది. నేనూ మొదట్లో కెమెరామెన్ అవుదామని అనుకున్నా. శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ చాలా బాగుంది. తెలుగు చిత్ర పరిశ్రమ దేశంలోనే నెంబర్ వన్ ఇండస్ట్రీగా ఉందంటే అందుకు కారణం మనకున్న మంచి ప్రేక్షకులు. ఈ రోజు నారద జయంతి. నాన్నగారు అన్ని రకాల క్యారెక్టర్స్ చేశారు. ఒక్క నారదుడు తప్ప. నేను శ్రీనివాస కల్యాణం సినిమాలో నారదుడిగా నటించా. నాన్నగారు చేయని క్యారెక్టర్ ఒకటి నేను చేయడం సంతృప్తినిస్తుంటుంది. సత్యభామ ట్రైలర్ చాలా బాగుంది. కాజల్ ఒక ఫైర్ బ్రాండ్. అన్ని రకాల ఎమోషన్స్ చేయగల నటి. పాత్రల ఆత్మలోకి వెళ్లి మెప్పించగలదు. 16 ఏళ్లలో అనేక వైవిధ్యమైన పాత్రల్లో నటించింది. అన్నింటిలోకి పరకాయ ప్రవేశం చేసింది. వైవాహిక జీవితంలోకి వెళ్లి ఒక బిడ్డకు జన్మనిచ్చి మళ్లీ మా భగవంత్ కేసరి సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది. హీరోయిన్ కు పెళ్లయ్యాక సపోర్టింగ్ క్యారెక్టర్స్ కోసం అడుగుతుంటారు. ఆ టైప్ కాస్ట్ ను బ్రేక్ చేసిన హీరోయిన్ కాజల్ అగర్వాల్. ఆమెకున్న ఎనర్జీకి హ్యాట్సాఫ్. మొదటి నుంచి ఆమె సినిమాలు చూస్తున్నాను. కాజల్ తో నటించాలని ఉండేది. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ కుదరలేదు. భగవంత్ కేసరిలో మేము కలిసి పనిచేయడం ఒక మంచి ఎక్సీపిరియన్స్. భగవంత్ కేసరిలో కాజల్, ఈ సినిమాలో కాజల్ ఒక్కరేనా అనిపించేలా ఉంది. సత్యభామ సినిమాకు మంచి టీమ్ పనిచేశారు. ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుంది. జూన్ 7న థియేటర్స్ లో చూడండి. అన్నారు.



తన చార్ట్‌బస్టర్ ఫామ్‌ను కొనసాగిస్తూ, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ మరో సూపర్ హిట్ ఆల్బమ్‌ను అందించాడు. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో డైనమిక్ హీరో శర్వానంద్ నటిస్తున్న 'మనమే' చిత్రం బ్యూటిఫుల్ ట్రాక్‌లతో అలరిస్తోంది. మొదటి పాట ఇప్పటికే పెద్ద హిట్ అయింది. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ రెండవ సింగిల్‌మనమేని విడుదల చేశారు. హేషామ్ అబ్దువల్ వహాబ్ స్కోర్ చేసిన టైటిల్ ట్రాక్ ఫుల్ లైఫ్, వైబ్రెంట్ గా ఉంది. పాటలోని ఎమోషన్, కంపోజిషన్, లిరిక్స్, విజువల్స్ అద్భుతమైన అనుభూతి ఇస్తోంది. లీడ్ పెయిర్ శర్వానంద్, కృతి శెట్టి ఇంతకుముందు గొడవ పడే వారు ఇప్పుడు మంచి అనుబంధంకు వచ్చారు. ఇది కొత్త ప్రారంభం. ప్రతి క్షణం వారికి కొత్త అనుభవం. శర్వానంద్, కృతి శెట్టి చక్కని కెమిస్ట్రీని పంచుకున్నారు. ప్రేమ ప్రయాణంతో పాటు, ఈ పాట విక్రమ్ ఆదిత్య పోషించిన పిల్లవాడితో వారి బంధాన్ని కూడా చూపిస్తుంది. ఈ పాటకు ఆకట్టుకునే సాహిత్యం కృష్ణకాంత్ రాశారు, కార్తీక్, గీతా మాధురి గానం ఈ పాటకు అదనపు ఆకర్షణను జోడించింది. విజయ్ పోలాకి కొరియోగ్రఫీ చేశారు. శర్వానంద్ వేసిన మాప్ స్టెప్ అదిరిపోయింది. మనసుని హత్తుకునే ఈ టైటిల్ ట్రాక్ అన్ని మ్యూజిక్ చార్ట్‌లలో టాప్ పొజిషన్ లో నిలిచింది.

# 'మనమే' సోల్‌ఫుల్ టైటిల్ ట్రాక్ విడుదల

# 'రాయన్' నుంచి ఫుట్-ట్యాపింగ్ మెలోడీ పాట విడుదల



నేషనల్ అవార్డ్ విన్నర్ సూపర్ స్టార్ ధనుష్ ల్యాండ్‌మార్క్ 50వ చిత్రం' రాయన్' లో సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ మెయిన్ లీడ్ లో ఒకరుగా కనిపించనున్నారు. ఫస్ట్ సింగిల్‌తో మాస్ ట్రీట్ అందించిన తర్వాత ఈ యాక్షన్ థ్రిల్లర్ మేకర్స్ సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ నటించిన ఫుట్‌ట్యాపింగ్ మెలోడీని విడుదల చేశారు.ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ AR రెహమాన్ కాంట్రాస్ట్ ట్యూన్ చేశారు. ఇది గ్రూవీ బీట్‌లతో కూడిన రొమాంటిక్ మెలోడీ. ఇది స్లో పాయిజన్ లాగా ఇంజెక్ట్ అవుతుంది. సందీప్ కిషన్, అపర్ణ బాలమురుగన్ స్టీమీ రొమాన్స్ తో కూడిన ఈ పాటని విజయ్ ప్రకాష్ హరిప్రియ పాడిన తీరు మరింత స్పైసీ ని జోడించింది. రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం ఒకరికొకరు ప్రధాన జంట యొక్క రొమాన్స్ ని ఆకర్షణీయంగా వర్ణించింది. సందీప్ కిషన్ కి ఇది మరో చార్ట్ బస్టర్ సాంగ్. రాయన్ కోసం ధనుష్ రెండోసారి మెగాఫోన్ పట్టారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కాళిదాస్ జయరామ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. SJ సూర్య, సెల్వరాఘవన్, దుషార విజయన్ ఇతర ముఖ్య తారాగణం.

# "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" ట్రైలర్ విడుదల





కథలు, పాత్రల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ సినిమా సినిమాకి తన స్థాయిని పెంచుకుంటూ వెళ్తున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" అనే మరో వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్నారు. నేహా శెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాలో ప్రముఖ నటి అంజలి కీలక పాత్రలో కనువిందు చేయనున్నారు. భారీ అంచనాలతో మే 31వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు నిర్మాతలు. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" సినిమా ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం మే 25 తేదీన సాయంత్రం హైదరాబాద్‌లోని దేవి 70 ఎంఎం థియేటర్‌లో జరిగింది. అభిమానుల కేరింతల నడుమ చిత్ర బృందం ట్రైలర్ ను విడుదల చేసింది. "గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి" చిత్రం ఘన విజయం సాధించడమే కాకుండా, తన కెరీర్ లో ఉత్తమ చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందని.. సినిమా పట్ల తనకున్న నమ్మకాన్ని అభిమానులతో పంచుకున్నారు విశ్వక్ సేన్. ఆయన మాటలను నిజం చేసేలా ట్రైలర్ అద్భుతంగా రూపొందించబడింది. "లంకల రత్న" అనే శక్తివంతమైన పాత్రలో విశ్వక్ సేన్ కనిపిస్తున్నారు. ఆ పాత్రలో ఆయన ఒదిగిపోయిన తీరు అమోఘం. తనదైన ఆహార్యం, అభినయంతో పాత్రకు నిండుదనం తీసుకొచ్చారు. "లంకల రత్న" పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో సందేహం లేదు. సామాన్యుడి నుండి అసామాన్యుడిగా ఎదిగిన ఆ పాత్ర ప్రయాణం ఎలా ఉండబోతుందో చూపించిన తీరు.. సినిమా పట్ల ఆసక్తిని రెట్టింపు చేస్తోంది.

# జూన్ 14న 'మ్యూజిక్ షాప్ మూర్తి'



అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రముఖ పాత్రలు పోషించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. మంచి కాన్సెప్ట్, కంటెంట్‌తో రాబోతోన్న ఈ చిత్రాన్ని ఫ్లై హై సినిమాస్‌పై హర్ష గారపాటి మరియు రంగారావు గారపాటి నిర్మించారు. శివ పాలడుగు ఈ మూవీకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన టీజర్, పాటలు ఆడియెన్స్‌లో మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కించిన 'మ్యూజిక్ షాప్ మూర్తి' సినిమాను జూన్ 14న విడుదల చేయబోతోన్నట్టుగా మేకర్లు ప్రకటించారు. ఇంకో మూడు వారాల్లో ఈ చిత్రం ప్రేక్షకులకు అద్భుతమైన ఎమోషనల్ ట్రీట్‌ను ఇచ్చేందుకు రాబోతోంది. మ్యూజిక్ షాప్ మూర్తి కుటుంబ సమేతంగా చూడదగ్గ ఓ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, బేబీ, డిజె టిల్లు వంటి బ్లాక్ బస్టర్లను విజయవంతంగా పంపిణీ చేసిన ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్ అవుతుండటంతో మరింతగా అంచనాలు పెంచేసినట్టు అయింది.

# ఒకే సినిమాలో కియారా, జాన్వీ

అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది. అయితే ఇప్పటి వరకు అక్కడ హిట్ ను సొంతం చేసుకోలేక పోయింది. హిట్ పడకున్నా కూడా జాన్వీ కపూర్ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకుంది. టాలీవుడ్ లో జాన్వీ కపూర్ ప్రస్తుతం ఎన్టీఆర్ కి జోడీగా దేవర సినిమాలో నటిస్తూ మరో వైపు రామ్ చరణ్ కి జోడీగా బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమాను చేస్తుంది. మరో వైపు రామ్ చరణ్ కి జోడీగా గేమ్ చేంజర్ లో కియారా అద్వానీ నటిస్తున్న విషయం తెల్సిందే. బాలీవుడ్ నుంచి దిగుమతి అయిన ఈ ఇద్దరు ముద్దుగుమ్మలకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉంది. ఇందటి క్రేజ్ ఉన్న ఇద్దరు ముద్దుగుమ్మలు ఒకే సినిమాలో కలిసి నటిస్తే కచ్చితంగా చాలా పెద్ద విషయం. త్వరలోనే ఈ అరుదైన కలయిక ఏర్పడుతుంది అంటూ వార్తలు వస్తున్నాయి. తమిళ స్టార్ హీరో శింబు త్వరలో నటించబోతున్న సినిమాలో ఈ ఇద్దరు ముద్దుగుమ్మలు నటించబోతున్నారు. కమల్ హాసన్ నిర్మాణంలో దేశింగు పెరియాస్వామి దర్శకత్వంలో శింబు హీరోగా ఈ సినిమా రూపొందబోతుంది. తమిళ సినీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాలో శింబు డబుల్ రోల్ లో కనిపించబోతున్నాడు. శింబు రెండు పాత్రల్లో కనిపించబోతున్న నేపథ్యంలో ఆయనకు జోడీగా ఇద్దరు ముద్దుగుమ్మలు నటించబోతున్నారు. ఇద్దరు హీరోయిన్స్ కూడా బాలీవుడ్ నుంచి తీసుకు రావడం వల్ల పాన్ ఇండియా అప్పీల్ యాడ్ అవుతుంది అనే ఉద్దేశ్యంతో మేకర్స్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారనే వార్తలు వస్తున్నాయి. ఇది ఖచ్చితంగా బిగ్ సర్‌ప్రైజింగ్ అప్డేట్ అనడంలో సందేహం లేదు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.